ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మునుపు మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 07TH SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 173 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 07 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :173 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## విజయ్ కాదు- రాహుల్ గాంధీనే

**ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి: కేసీ వేణుగోపాల్**

హైదరాబాద్, సెప్టెంబర్ 6, కొద్ది రోజులుగా ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థికి సంబంధించి పలు ఊహాగానాలు వస్తున్న వేళ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి కాంగ్రెస్ సీని...

➤ మిగతా 2వ పేజిలో..

# నేటి నుంచి అసెంబ్లీ

- 5 రోజులపాటు వర్షాకాల సమావేశాలు!
- అస్త్రశస్త్రాలతో అధికార, విపక్షాలు సిద్ధం
- వెయ్యి రోజుల పాలనపై చర్చకు చాన్స్
- సంబరాలు చేసుకుంటున్న అధికార పక్షం
- చార్జిషీట్ విడుదల చేసిన ప్రతిపక్షం
- కేసీఆర్ రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్ !
- 22ఏపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ పట్టు!
- పూర్తిస్థాయిలో వివరణకు సీఎం కసరత్తు




హైదరాబాద్, సెప్టెంబరు 6 తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలతో శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత సభ వాయిదా పడనుంది. అనంతరం స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగే బీఏసీ సమావేశంలో.. వర్షాకాల శాసనభ సమావేశాల ఎజెండాను ఖరారు చేస్తారు. ఈ సమావేశాలు శుక్రవారం వరకు జరిగే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. కాగా, శాసనసభ సమావేశాల్లో ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాకపోవడాన్నే అధికార కాంగ్రెస్ టార్గెట్ చేయనున్నట్లు చెబుతున్నారు. వాస్తవానికి అసెంబ్లీ నిబంధనల ప్రకారం ప్రధాన ప్రతిపక్ష నేత (ఎల్‌వోపీ) వరుసగా 50 రోజులకు పైబడి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోతే.. ఆ హోదా నుంచి ఆయనను తొలగించే ఆస్కారం ఉంది. అయితే శాసనసభకు గైర్హాజరవుతూ వస్తున్న ఎల్‌వోపీ కేసీఆర్.. ఇంకా ఈ నిబంధనల పరిధిలోకి రాలేదని అంటున్నారు. అప్పుడప్పుడూ ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్న నేపథ్యంలో ఆ నిబంధనలు ఆయనకు వర్తించవని చెబుతున్నారు. అధికార పక్షం మాత్రం ఇదే అంశాన్ని అస్త్రంగా చేసుకుని.. అసెంబ్లీకి రాని కేసీఆర్ నైతిక బాధ్యతగా తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ సీఎంగానే సభలో అడుగు పెడతారంటూ ఇటీవల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల వివాదంగా మారిన 22ఏ అంశంపై శాసనసభలో చర్చకు పట్టుబట్టాలని బీఆర్ఎస్, బీజేపీ ఇప్పటికే నిర్ణయించాయి. ఈ మేరకు ప్రకటన కూడా చేశాయి. అయితే సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై పూర్తిస్థాయి వివరణ ఇచ్చేందుకు, అవసరమైతే ఎదురుదాడి చేసేందుకూ సన్నద్ధమవుతున్నారు. ఈ అంశంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి ఏం జరిగిందన్నది సవివరంగా ప్రస్తావించే అవకాశం ఉందంటున్నారు. ఆదివారం ఆయన 22ఏపై రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సమావేశమై సమీక్షించారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

➤ మిగతా 2వ పేజిలో..



## 18 మంది కాంగ్రెస్ నేతలకు షోకాజ్ నోటీసులు

- టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ భేటీలో నిర్ణయం
- కమిటీ చైర్మన్ మల్లు రవి

హైదరాబాద్, సెప్టెంబరు 6 : ఆదిలాబాద్, గజ్వేల్, సిరిసిల్ల, కరీంనగర్ నియోజకవర్గాల్లో వివిధ సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో జరిగిన ఘటనలకు సంబంధించి 18 మంది వరకు పార్టీ నేతలకు టీపీసీసీ క్రమ శిక్షణా కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆదివారం గాంధీభవన్‌లో చైర్మన్ మల్లు రవి అధ్యక్షతన భేటీ అయిన క్రమశిక్షణా కమిటీ.. ఈ ఘటనలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై చర్చించి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో జరిగిన గొడవకు సంబంధించి పార్టీ నేతలు కంది శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డిలకు.. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పార్టీ నేత జూపల్లి మల్లారెడ్డిలకు నోటీసులు జారీ చేసింది. అలాగే పెద్దపల్లి ఎంపీ వంశీ కారుపై దాడి జరిగినట్లుగా వచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఆరుగురు నేతలకు, సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన ఘటనకు సంబంధించి డీసీసీ అధ్యక్షుడు సింగితం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఏడుగురు నాయకులకు.. కరీంనగర్ 3వ డివిజన్ అధ్యక్షుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పార్టీ నాయకురాలు మూల లక్ష్మికి కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నోటీసులు

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రతిపక్ష హోదా అపహాస్యం

- ప్రయోజనాలు పొందుతూ బాధ్యత విస్మరిస్తున్న కేసీఆర్
- ఆయన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలి
- తెలంగాణలో బీజేపీ అనే మొక్క మొలిచేది లేదు..
- ఎండిన బీఆర్ఎస్ మళ్లీ చిగురించేది లేదు
- 2040 వరకు కాంగ్రెస్‌దే అధికారం: మహేశ్ గౌడ్..
- బీఆర్ఎస్ మరో పదేళ్లు రోడ్డుపైనే: దుద్దిళ్ల
- ఇందిరాపార్కు వద్ద కాంగ్రెస్ మహాధర్నా




➤ 2వ పేజిలో..

## సిక్కింలో విరిగిపడ్డ భారీ కొండచరియలు..

**తీస్తా నది ప్రవాహానికి ఆటంకం**

హైదరాబాద్,సెప్టెంబర్ 6: సిక్కింలోని మంగన్ జిల్లా, చుంగ్‌థాంగ్ సబ్‌డివిజన్ పరిధిలోగల నాగా ఫారెస్ట్ ప్రాంతంలో (థెంగ్ టన్నెల్‌కు ఎదురుగా, ఓసీ ఖీర్ వద్ద) శనివారం రాత్రి భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీనివల్ల చ్యాకోంగ్ నదితో పాటు తీస్తా నది ప్రవాహానికి కూడా పాక్షికంగా ఆటంకం ఏర్పడింది.ఇటీవల నేపాల్‌లో సంభవించిన వరదలు,

➤ మిగతా 2వ పేజిలో..



## భారత్ తన అవసరాల కోసమే.. మా చమురు కొంటోంది: రష్యా

➤ 2వ పేజిలో..

## బూతుల వీరుడితో చర్చకు రావాలా?

- పాలన చేతగాకే చిల్లర మాటలు..
- పదే పదే నా చావు కోరుతూ ప్రసంగాలు
- ఇది థర్డ్ క్లాస్ పాలన.. తెలంగాణ రైజింగ్ కాదు, ఫాలింగ్
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా సభకు వెళ్లండి
- నా గురించి మాట్లాడితే పట్టించుకోకండి
- ప్రజాసమస్యలే అజెండాగా ప్రభుత్వాన్ని నిలదీయండి
- త్వరలో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల బాట
- ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ లక్ష మందితో పర్యటిస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్
- భేటీకి హాజరైన పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి




హైదరాబాద్/గజ్వేల్/మర్కుక్, సెప్టెంబరు 6 రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బూతులు మాట్లాడు తున్నారని.. అలాంటి బూతుల వీరుడితో అసెంబ్లీలో చర్చకు రావాలా అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. అసభ్యకరంగా మాట్లాడే వారితో చర్చించేందుకు అసెంబ్లీకి రావాలా, వద్దా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడిగారు. పాలన చేతగాకనే సీఎం రేవంత్‌రెడ్డి బూతుపురాణం సాగిస్తున్నారని విమర్శించారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో.. ఆదివారం

➤ మిగతా 2వ పేజిలో..

## కూలిన హాస్టల్ భవనం

- ఢిల్లీలో కుప్పకూలిన 50 ఏళ్ల నాటి ఐదంతస్తుల బిల్డింగ్
- ముగ్గురి మృతి, ఐదుగురి పరిస్థితి విషమం
- శిథిలాల కింద 30-50 మంది విద్యార్థులు
- కాపాడాలంటూ ఆర్తనాదాలు
- రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ పారామిలిటరీ
- భవనం బేస్‌మెంట్‌లో మరమ్మతు పనులు,
- ఎడతెరపి లేని వర్షాలే కారణం?
- భవనాల నిర్వహణపై స్థానికుల ఆగ్రహం
- ప్రధాని నరేంద్ర మోదీ, రాహుల్ దిగ్భ్రాంతి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ఐదంతస్తుల హాస్టల్ భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. మరో 30 నుంచి 50 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కొందరు విద్యార్థులు శిథిలాల మధ్య నుంచే తమను కాపాడాలని కేకలు వేస్తుండటం స్థానికులనుభయాందోళనలకు గురిచేసింది. ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సాయి నికేతన్ ప్రాంతంలోని

➤ మిగతా 2వ పేజిలో..

# 18 మంది కాంగ్రెస్ నేతలకు షోకాజ్ నోటీసులు

నేతలకు టీపీసీసీ క్రమ శిక్షణా కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆదివారం గాంధీభవన్‌లో చైర్మన్ మల్లు రవి అధ్యక్షతన భేటీ అయిన క్రమశిక్షణా కమిటీ.. ఈ ఘటనలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై చర్చించి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో జరిగిన గొడవకు సంబంధించి పార్టీ నేతలు కంది శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డిలకు.. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పార్టీ నేత జూపల్లి మల్లారెడ్డిలకు నోటీసులు జారీ చేసింది. అలాగే పెద్దపల్లి ఎంపీ వంశీ కారుపై దాడి జరిగినట్లుగా వచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఆరుగురు నేతలకు, సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన ఘటనకు సంబంధించి డీసీసీ అధ్యక్షుడు సింగితం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఏడుగురు నాయకులకు.. కరీంనగర్ 3వ డివిజన్ అధ్యక్షుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పార్టీ నాయకురాలు మూల లక్ష్మికి కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న నాయకులు వారంలోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది. పార్టీ నియమావళికి వ్యతిరేకంగా పని చేయడం తన డిక్షనరీలోనే లేదని మల్లు రవి అన్నారు. కమిటీ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ఏదైనా పొరపాటు చేస్తే తనపై ఏఐసీసీకి ఫిర్యాదు చేయవచ్చన్నారు. తనకు కొండా సురేఖ, చిన్నారెడ్డిలతో ఎలాంటి విభేధాలూ రాలేదని, ఎవరిపైనా కక్షతో తాను నివేదికలు ఇవ్వలేదని చెప్పారు.

అసెంబ్లీకి రాని కేసీఆర్.. ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తాడా?: ఆది శ్రీనివాస్

అసెంబ్లీకి రావడం చేతకాని కేసీఆర్ ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తాడా అంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆయన బకరాలను చేస్తున్నాడని.. ఎమ్మెల్యేలకు గాలి కొట్టి పార్టీలోనే ఉంచుకోవడానికి తాపత్రయపడుతున్నాడన్నారు. వెయ్యి రోజుల్లో పట్టుమని పది సార్లు ఫాంహౌస్ దాటి రాని కేసీఆర్ కూడా పోరాటాల గురించి మాట్లాడుతున్నాడని ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రమ్మని అడిగితే.. సీఎం బూతులు తిడుతున్నాడంటూ చిన్నపిల్లాడిలా వంకలు చెబుతున్నాడన్నారు. 'మా సీఎం రేవంత్ ఏనాడైనా అసెంబ్లీలో అసభ్య పదజాలం వాడారా? ప్రతి మాట రికార్డుల్లో ఉంటుంది. కేసీఆర్‌కు దమ్ముంటే ఆ మాటలు ఏమిటో చూపించాలి' అంటూ సవాల్ విసిరారు. బూతుల గురించి, ఎదుటివారిని కించపరిచే మాటల గురించి కేసీఆర్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు.

# భారత్ తన అవసరాల కోసమే.. మా చమురు కొంటోంది: రష్యా

హైదరాబాద్, సెప్టెంబర్ 6: రష్యా నుంచి భారత్ చమురును కొనుగోలు చేయడం వెనుక ఉన్న ఉద్దేశం కేవలం తన సొంత దేశ ఇంధన భద్రత, జాతీయ ప్రయోజనాలు మాత్రమేనని, రష్యాకు ఆర్థికంగా సహాయం చేయడం కాదని భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ (ఐవఅఱం ాశ్రీఱజూశీజ) అన్నారు. పాశ్చాత్య దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అదనపు టారిఫ్‌లు, తీవ్రమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

భారత్ తన 140 కోట్ల జనాభా ఇంధన అవసరాలు, దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే రష్యా చమురును కొనుగోలు చేస్తోంది తప్ప ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా కాదని అలిపోవ్ పేర్కొన్నారు.నాణ్యమైన లేదా తక్కువ ధరకే చమురు అందించే మెరుగైన ప్రత్యామ్నాయ ఒప్పందాలను భారత్‌కు అందించలేక, అమెరికా, పాశ్చాత్య దేశాలు ఆంక్షల పేరుతో ఒత్తిడి తంత్రాలు ఉపయోగిస్తున్నాయని విమర్శించారు.భారతదేశానికి ఎంత పరిమాణంలో చమురు అవసరమైతే అంత సరఫరా చేయడానికి రష్యా సిద్ధంగా ఉందన్నారు. భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోగలదని రష్యా విశ్వసిస్తోందని ఆయన తేల్చి చెప్పారు.

## వివాహ వేడుకలో విషాదం

### 22 మందికిపైగా మృతి

హైదరాబాద్, , సెప్టెంబర్ 6 , ఢిల్లీ బ్యూరో : కాంగో రాజధాని కిన్షాసాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ వివాహ వేడుక జరుగుతున్న భవనంలో శుక్రవారం రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కనీసం 22 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.కిన్షాసా ఉత్తర ప్రాంతంలోని లింగ్వాలాలో ఈ ఘటన జరిగింది. ఓ భవనంలో శుక్రవారం రాత్రి వివాహ వేడుక ప్రారంభమైంది. ఈ క్రమంలో భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో అక్కడ ఉన్నవారిలో తీవ్ర భయాందోళన నెలకొంది. దాంతో వారంతా ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు పరుగులు తీసేందుకు ప్రయత్నించారు. అయితే భవనంలోని హాళ్లు, కారిడార్లు ఇరుకుగా ఉండటంతో ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రజలు బయటకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో పలువురు మంటల్లో చిక్కుకుపోయారు.

## కూలిన హాస్టల్ భవనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ఐదంతస్తుల హాస్టల్ భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. మరో 30 నుంచి 50 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కొందరు విద్యార్థులు శిథిలాల మధ్య నుంచే తమను కాపాడాలని కేకలు వేస్తుండటం స్థానికులనుభయాందోళనలకు గురిచేసింది. ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని సాయి నికేతన్ ప్రాంతంలోని బాలుర హాస్టల్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ప్రమాదం జరిగిందని, ఒక్కసారిగా కూలిపోవడంతో పెద్ద శబ్దం వచ్చి భూకంపం వచ్చినట్లుగా ప్రకంపనలు వచ్చాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ పోలీసులతో పాటు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి 8 మందిని సురక్షితంగా బయటకు తీశారు. ఆస్పత్రికి తరలించిన వారిలో ముగ్గురు మృతి చెందగా, పలువురి పరిస్థితి విషమంగా ఉంది. ఇరుకైన వీధులు, జనసాంద్రత ఎక్కువగా ఉండటంతో అంబులెన్సులు, వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరించేందుకు పారామిలిటరీ బలగాలు రంగంలోకి దిగాయి. కాగా, సుమారు 50 ఏళ్లనాటి ఈ పురాతన భవనాన్ని విద్యార్థుల కోసం వసతి గృహంగా(పీజీ హాస్టల్) ఉపయోగిస్తున్నారు. కాలేజీ, యూనివర్సిటీలకు సమీపంలో ఉండటంతో ఈ ప్రాంతమంతా పీజీ హాస్టళ్లతో నిండిపోయింది. కేరళం, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ నివాసముంటున్నారు.

ఆదివారం సెలవుదినం కావడంతో కొంతమంది విద్యార్థులు ఊళ్లకు వెళ్లిపోగా, ఎక్కువమంది విద్యార్థులు గదుల్లోనే ఉన్నట్లు సమాచారం. భవనంలో బేస్‌మెంట్ మరమ్మతు పనులు జరుగుతుండటం, శుక్రవారం నుంచి కురుస్తున్న వర్షాలతో నీరు చేరి పునాదుల బలహీనపడటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. భవన యజమానిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# నేటి నుంచి అసెంబ్లీ

వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ అంశం కేంద్రంగా కూడా వాడీ వేడిగా చర్చ జరిగే అవకాశం ఉంది. వెయ్యి రోజుల పాలనకు సంబంధించి అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటుండగా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దీనిపై చార్జిషీట్ విడుదల చేసింది. బీజేపీ సభ్యులు సైతం వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను సభలో లేవనెత్తుతామని చెబుతున్నారు. మొత్తమ్మీద దాడి.. ఎదురుదాడి కోసం అధికార, విపక్ష పార్టీలు సిద్ధమవడంతో సమావేశాలు హోరాహోరీగానే జరిగే అవకాశం ఉంది.

నేడు అసెంబ్లీ సెంట్రల్ హాల్ ప్రారంభం..

శాసనసభ, శాసనమండలి రెండూ ఒకే భవనంలో కొలువుదీరిన నేపథ్యంలో పార్లమెంటు తరహాలో అసెంబ్లీ భవనంలోనూ సెంట్రల్ హాల్ ఏర్పాటు జరిగింది. లాబీలు, ఎమ్మెల్యేల లాంజ్‌ను నవీకరించి.. యుద్ధప్రాతిపదికన సెంట్రల్ హాల్‌ను నిర్మించారు. దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరుతో ఏర్పాటు చేసిన ఈ సెంట్రల్ హాల్‌ను సోమవారం ఉదయం 9 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

పలు బిల్లులకు ఆమోదం!

వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను ఆమోదానికి శాసనసభలో ప్రవేశపెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) బిల్లును ఈ సమావేశాల్లోనే ఆమోదం కోసం పెట్టే అవకాశం ఉంది. అలాగే 'హేట్ స్పీచ్' బిల్లు కూడా చర్చకు వచ్చే ఆస్కారం ఉంది. వీటితోపాటు మరికొన్ని సాధారణ బిల్లులనూ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. తెలంగాణ సమగ్ర శిక్షా (టీఎస్ఎస్) 2024-25, పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ (పీఎంఎస్‌హెచ్ఆర్ఐ) 2024-25 ఆడిట్ రిపోర్టులను, హైదరాబాద్ మెట్రో రైల్‌కు సంబంధించి 2013 నుంచి 2018 వరకు వార్షిక నివేదికలను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం శాసనసభ, మండలిలో టేబుల్ చేయనున్నారు.

వెనుక వరుసకు కొండా సురేఖ సీటు!

కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన నేపథ్యంలో ఇప్పటిదాకా ముందు వరుసలో ఉన్న ఆమె సీటు.. ఇక వెనుక వరుసలకు మారనుంది. వెనుక వరుసలో అక్షర క్రమం ప్రకారం ఆమె సీటును కేటాయించనున్నారు. అయితే గత సమావేశాల వరకూ మంత్రి హోదాలో సభకు హాజరైన కొండా సురేఖ.. ప్రస్తుత సమావేశాలకు సాధారణ ఎమ్మెల్యేగా హాజరవుతారా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# ప్రతిపక్ష హోదా అపహాస్యం

కవాడిగూడ, సెప్టెంబరు 6 ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత హోదా ఎంతో బాధ్యతాయుతమైనదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కానీ, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకంగా వ్యవహరించాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్.. ఆ బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. ప్రతిపక్ష నేత హోదాలో 1000 రోజులకు వేతనం తీసుకొని.. ప్రజల పక్షాన కొట్లాడకుండా ఫాంహచి?సకు పరిమితమయ్యారని విమర్శించారు. ప్రతిపక్ష హోదాను కేసీఆర్ అపహాస్యం చేయడం తగదన్నారు. కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాలో మహేశ్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అనే మొక్క మొలిచేది లేదని, ఎండిపోయిన బీఆర్ఎస్ మళ్లీ చిగురించేది లేదని అన్నారు. 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజాపాలన సాగిస్తోందని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి.. వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మిస్తామని చెప్పి ముఖం చాటేశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం పేదవాడికి గూడు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. గతంలో వైద్యం అంటే కార్పొరేట్ రంగంఅని, కానీ.. ప్రభుత్వ దవాఖాల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఆస్పత్రులను అందుబాటులోకి తీసుకొస్తోందని తెలిపారు. మనిషికి చదువు మాత్రమే ఉంటే చాలదని, సంస్కారం కూడా ఉండాలనే విషయాన్ని బీఆర్ఎస్ నేత కేటీఆర్ తెలుసుకోవాలన్నారు.

బీఆర్ఎస్ మరో పదేళ్లు రోడ్డుపైనే..

పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ తన అనుభవాలను అసెంబ్లీకి వచ్చి వివరించాలని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. వెయ్యి రోజుల్లో ఎన్నో చేశామని, ఇంకా చేయాల్సిన పనులను మిగిలిన రెండున్నరేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బస్సుల్లో ఉచితంగా కాంగ్రెస్ వాళ్లు మాత్రమే ప్రయాణం చేస్తున్నారా? బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలు లేవా? అని ప్రశ్నించారు. నాయకత ?వం సరిగా లేకపోతే బీఆర్ఎ?సను మరో పదేళ్లు ప్రజలు రోడ్డుపైనే కూర్చొబెడతారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే.. పేదల కోసం తమ ప్రభుత్వం కొత్తగా పథకాలు తీసుకొచ్చిందని తెలిపారు. కాగా, అసెంబ్లీకి రావడానికి కేసీఆర్‌కు భయమేస్తోందా? అని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. అన్ని ప్రయోజనాలు పొందుతూ.. అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఎంపీ మల్లు రవి అన్నారు. ఈ ధర్నాలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు జగ్గారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, నవీన్‌యాదవ్, శ్రీగణేష్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిక్కింలో విరిగిపడ్డ భారీ కొండచరియలు..

హైదరాబాద్,సెప్టెంబర్ 6: సిక్కింలోని మంగన్ జిల్లా, చుంగ్‌థాంగ్ సబ్‌డివిజన్ పరిధిలోగల నాగా ఫారెస్ట్ ప్రాంతంలో (థెంగ్ టన్నెల్‌కు ఎదురుగా, ఓసీ భీర్ వద్ద) శనివారం రాత్రి భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీనివల్ల చ్యాకోంగ్ నదితో పాటు తీస్తా నది ప్రవాహానికి కూడా పాక్షికంగా ఆటంకం ఏర్పడింది.ఇటీవల నేపాల్‌లో సంభవించిన వరదలు,గతంలో (2023) తీస్తా నదికి వచ్చిన విపత్తుల దృష్ట్యా స్థానిక ప్రజల్లో కొంత ఆందోళన నెలకొన్నప్పటికీ, ప్రస్తుతానికి దిగువ ప్రాంతాలకు తక్షణ ముప్పు ఏదీ లేదని అధికార యంత్రాంగం స్పష్టం చేసింది.

పరిస్థితి నియంత్రణలోనే ఉంది

కొండచరియల వల్ల నదుల వద్ద కొంత నీరు నిలిచిపోయినప్పటికీ, తీస్తా, చ్యాకోంగ్ నదుల ప్రవాహం నిరంతరంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయపడినట్లు నివేదికలు నమోదు కాలేదు. సంకలాంగ్, ఫిడాంగ్ ప్రాంతాల్లో నది నీరు మట్టిగా మారి ప్రవహిస్తున్నప్పటికీ, నీటి మట్టాలు సాధారణ స్థాయిలోనే ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం

మంగన్ జిల్లా పాలనా యంత్రాంగం, పోలీసులు క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందస్తు జాగ్రత్తగా అప్రమత్తం చేశారు.సామాజిక మాధ్యమాల్లో వ్యాపించే అవాస్తవాలను, పుకార్లను నమ్మవద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అధికారులు స్థానికులకు సూచించారు. నదీ తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# బూతుల వీరుడితో చర్చకు రావాలా?

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు తప్పకుండా హాజరుకావాలని.. శాసనసభ, శాసన మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. సమావేశాల్లో అధికార పార్టీ నేతలు తన గురించి మాట్లాడే ప్రయత్నం చేస్తే పట్టించుకోవద్దని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు సూచించారు. శాసనసభ, మండలిలో ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, ప్రజల ఎజెండానే బీఆర్ఎస్ ఎజెండాగా ఉండాలని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఎండగట్టాలని.. స్పీకర్ పక్షపాత ధోరణి, అప్రజాస్వామిక విధానాలపై నిలదీయాలని నిర్దేశించారు. కాంగ్రెస్ వెయ్యిరోజుల పాలన అట్టర్ ఫ్లాప్ అని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం మళ్లీ రాదని కాంగ్రెస్ నేతలకు అర్థమైందని, అందుకే అడ్డగోలుగా దోపిడీకి తెగబడ్డారని ఆరోపించారు.

### తెలంగాణలో ఇప్పుడు థర్డ్ క్లాస్ పాలన!

కాంగ్రెస్ నాయకులు రాజకీయం కోసం దిగజారి మాట్లాడుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పదేపదే తన చావును కోరుకుంటూ ప్రసంగాలు చేస్తున్నారని.. మరోవైపు తాను అసెంబ్లీకి రావాలంటూ ధర్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో థర్డ్ క్లాస్ పాలన కొనసాగుతోందని, ఎక్కడా ప్రగతి కనిపించడం లేదని విమర్శించారు. ఇప్పుడు జరుగుతున్నది తెలంగాణ రైజింగ్ కాదని, తెలంగాణ ఫాలింగ్ ప్రత్యక్షంగా కనబడుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కారు 22ఏ పేరుతో కుంభకోణానికి తెరలేపిందని కేసీఆర్ ఆరోపించారు. కృష్ణా, గోదావరి జలాల అంశంపై ఉధృత పోరాటం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. బీఆర్ఎ?సపై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనపెట్టారని.. ఎల్‌నినో ముసురుకున్న తరుణంలో నీటిని ఎత్తిపోసి నిల్వ చేయాల్సిన ప్రభుత్వం, అసలేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ నిర్లక్ష్య వైఖరిపై ప్రజల్లోకి వెళదామన్నారు. త్వరలోనే లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల వద్దకు వెళదామని.. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను, నీటి పారుదల రంగానికి జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు వివరిద్దామని పార్టీ నేతలతో కేసీఆర్ పేర్కొన్నారు. ఇక వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన కచ్చితంగా జరుగుతుందని.. అందుకు అనుగుణంగా పార్టీ నేతలు సిద్ధం కావాల్సి ఉంటుందని సూచించారు. కాగా ఈ భేటీ సందర్భంగా అసెంబ్లీలో లేవనెత్తాల్సిన సుమారు 20 అంశాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. కాగా, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్న పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి.. ఎర్రవల్లి భేటీలో పాల్గొనడం గమనార్హం.

## విజయ్ కాదు- రాహుల్ గాంధీనే

### ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి: కేసీ వేణుగోపాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 6, ఢిల్లీ బ్యూరో:

కొద్ది రోజులుగా ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థికి సంబంధించి పలు ఊహాగానాలు వస్తున్న వేళ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీనే నాయకత్వం వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం రోజు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కేసీ వేణుగోపాల్ ఇలా వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో టీవీకే పార్టీ తమ నాయకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి సి. విజయ్ జోసెఫ్‌ను ఇండియా కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రతిపాదించిందన్న వార్తలను వేణుగోపాల్ ఖండించారు. విజయ్ గురించి ప్రస్తావిస్తూ విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ- ఆ కథనాల్లో నిజం లేదని, టీవీకే అలాంటి డిమాండ్ ఏం చేయలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎవరూ ఇలాంటి గందరగోళ పరిస్థితుల్ని సృష్టించవద్దని, ఇండియా కూటమి ముఖచిత్రంగా రాహుల్ గాంధీనే ఉంటారని వెల్లడించారు.

రాహుల్ కార్యక్రమాలకు మంచి స్పందన వస్తోంది!

రైతులు, యువత, విద్యార్థులకు సంబంధించిన అనేక సమస్యలపై రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న రాజకీయ కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా కూడా విశేష ఆదరణ లభిస్తోందని కేసీ వేణుగోపాల్ తెలిపారు. విద్యార్థులు, రైతులు, యువత ఇలా ఏదైనా ఆయన నాయకత్వంలో జరుగుతున్న పోరాటాల గురించే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎక్కువగా చర్చ జరుగుతోందని ప్రశంసలు కురిపించారు. అయితే రాహుల్ గాంధీనే ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తారా అని విలేకరులు మరోసారి ప్రశ్నించగా- కచ్చితంగా అంటూ వేణుగోపాల్ క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం భారతీయులు అత్యధికంగా ఆదరించే ప్రముఖ నాయకుల్లో రాహుల్ గాంధీనే ముందు వరుసలో ఉంటారని, ఆయన తీసుకునే నిర్ణయాలను, చేసే పనులను ప్రజలంతా ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నారని చెప్పారు. కొన్ని రాష్ట్రాల్లో తమ భాగస్వామ్య పక్షాల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ, ఇండియా కూటమి మాత్రం ఇప్పటికీ బలంగానే ఉందని చెప్పుకొచ్చారు.

ఇండియా కూటమి బలంగా ముందుకు సాగుతోంది. కొన్ని రాష్ట్రాల్లో కూటమి మిత్రపక్షాలే ఒకదానితో ఒకటి పోటీపడుతుండటం, కొన్ని సమస్యలు ఉన్న మాట వాస్తవమే. కానీ దేశవ్యాప్తంగా చూస్తే ఇండియా కూటమి కలిసికట్టుగానే ముందుకు సాగుతోంది. అదే వాస్తవం. అయితే ఇండియా కూటమిలోనే భాగమైన కేరళంలోని పార్టీ సీపీఐ(ఎం) తన తప్పుల నుంచి పాఠాలేం నేర్చుకోకుండానే ముందుకు సాగుతోంది. ఒకవేళ వారు తప్పుల్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలనుకున్నా, ప్రతిపక్ష నాయకుడు పినరయి విజయన్ వారికి ఆ అవకాశం ఇవ్వడం లేదు. అయితే ఎలా ఉన్నా కూటమిలోని భిన్నాభిప్రాయాలు పరిష్కరించుకుంటాం. ఇండియా కూటమిని మరింత బలోపేతం చేస్తాం - కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ

కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు- బీజేపీ సర్కార్ చీకటి యుగంవైపు నడిపిస్తోంది!

ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై కేసీ వేణుగోపాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశాన్ని చీకటి యుగంపైపు తీసుకెళ్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరిగిన విద్యార్థుల శాంతియుత నిరసన, తర్వాత పోలీసుల అణచివేత చర్యల గురించి కూడా వేణుగోపాల్ ప్రస్తావించారు.

విద్యార్థులపై నిరసనల సమయంలో పోలీసు బలగాలు తీసుకున్న కఠిన చర్యల్ని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ సమర్థించుకుంటూనే ఉందని మండిపడ్డారు. మరోవైపు ఉత్తరాఖండ్ హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభ నిర్వహించిన వేదికను, ఆయన ప్రసంగం అనంతరం శుద్ధి చేసిన ఉదంతాన్ని కూడా ఈ సందర్భంగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ గుర్తుచేశారు. భారతదేశం అంధకారం వైపు పయనిస్తోందని చెప్పడానికి ఇలాంటి ఘటనలే నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి దేశంలో ఒక బలమైన పోరాటం జరగడం అత్యవసరమని, తాము కూడా అదే కోరుకుంటున్నామని వ్యాఖ్యానించారు. కాగా, 2014 నుంచి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమే కేంద్రంలో అధికారంలో ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే వరుసగా 3 సార్లు (2014, 2019, 2024) లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 2029లో తదుపరి ఎన్నికలు జరగనున్నాయి.

## కల్వచర్లలో శ్రీ సత్యసాయి పాదుకార్చన మహోత్సవం ఘనంగా నిర్వహణ



రామగిరి (పెద్దపల్లి జిల్లా )సెప్టెంబర్ 06 అక్షరం న్యూస్:

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలలో భాగంగా, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగం పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శ్రీ సత్యసాయి పాదుకార్చన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కల్వచర్ల శ్రీ సత్యసాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో, భజన మండలిని మరింత సుసంపన్నం చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. భగవంతుడే స్వయంగా గ్రామానికి విచ్చేస్తున్న భావనతో భక్తులు స్వామివారి దివ్య పాదుకలను భజన, నామస్మరణతో గ్రామంలోకి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపిక చేసిన ఐదుగురు భక్తుల నివాస గృహాలలో ఆయా దంపతులచే స్వామివారి పాదుకలకు అష్టోత్తర నామావళితో అర్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పాదుకార్చన కార్యక్రమాలు గుండా పద్మ- శ్రీనివాస్, కోలేటి వనజ - రమేష్, రామిడి సుజాత- వెంకటేశ్వర్లు, కాసిపేట అనూష -సుధాకర్, గరిగంటి మల్లమ్మ-రాజం గార్ల గృహములలో జరిగాయి. కార్యక్రమం మూడు సార్లు ఓంకార నాదంతో ప్రారంభమై, సాయి గాయత్రి మంత్ర పఠనం, అష్టోత్తర నామార్చన, మంగళ హారతితో ముగిసింది. భజన మండలిలే భజన మహోద్యమానికి, ఆధ్యాత్మిక వైభవానికి, సనాతన ధర్మానికి కేంద్రాలని భగవాన్ బాబా వారు తెలిపారని, అందులో భాగంగానే ఈ పాదుకార్చన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక విభాగం సమన్వయకర్త రాజేశం, భజన మండలి సభ్యులు బూర్ల ఎల్లయ్య, కొండ సమ్మయ్య, కందికట్ల స్వరూప, భాస్కర్, తదితర సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

## కోదండరాం కి ఉద్యమకారుల ఫోరం ఘన సన్మానం



రామగిరి, (పెద్దపల్లి జిల్లా), సెప్టెంబర్ 6,అక్షరం న్యూస్:

తెలంగాణ జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం జన్మదినం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ తార్నాకలోని ఆయన నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉద్యమకారుల ఫోరం ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన పలువురు తెలంగాణ ఉద్యమకారులు కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, తెలంగాణ తొలి మలి చివరిదశ ఉద్యమకారులు, ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్, కవి, రచయిత, సామాజిక కార్యకర్త నూనె రాజేశం, కమాన్‌పూర్ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం సార్‌కు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన జీవితం కలగాలని వారు ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

## 'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రం ట్రయిలర్ విడుదల



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆగస్ట్ లో షూటింగ్ జరుపుకొని త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న 'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రం ట్రయిలర్ ను ఆదివారం గోదావరిఖని నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ కార్యాలయంలో సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ డిజిటల్ గా స్విచ్ ఆన్ చేసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజం ఎన్నో రుగ్మతలతో బాధపడుతోందని, అందులో మార్పును కోరుకుంటూ, సమాజానికి సందేశాన్ని అందించే విదంగా రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు చంద్రపాల్, మేజిక్ హరి, జంగంపల్లి పోశం, నీనా మార్గరెట్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలన్నింటినీ గాలికి... వదిలేశారు






- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ జిల్లా/ రఘునాథపల్లి( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 06 :

వంద మందిరేవంత్ లు వచ్చినా కేసీఆర్ గోటికి సరిపోరని.. కేసీఆరుకు ఎవ్వరూ సరిరారని స్టేషన్ ఘనాపూర్ మాజీఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని ఖిలాషా పురంలో బీఆర్ఎస్ యువత, విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటినీ కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ను తిడుతున్నార న్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వెయ్యి మోసాలన్నారు. రాష్ట్రంలో 6.90 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారన్నారు. వారికి రూ. 8.882కోట్ల నిరుద్యోగ భృతి ప్రభుత్వం బాకీ పడిందన్నారు. జాబ్ క్యాలెండరును వెంటనే ప్రక టించి, నిరుద్యోగులకు రూ. 4వేల భృతిని వెంటనే చెల్లించాలని రాజయ్య డిమాండ్ చేశారు. పల్లెల్లో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసిందని, విష జ్వరాలు డెంగ్యూ మలేరియా వ్యాప్తికి ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు కార్యక్రమంలో నాగూర్ల వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్,మండల ఇన్చార్జి ముసి పట్ల విజయ్, గ్రామ సర్పంచ్ శాగ కవిత అశోక్, ఉప సర్పంచ్ బక్క సరిత, మల్లేష్, నాయకులు కావటి రాజయ్య, మహిపాల్ రెడ్డి, కొర్ర రాజేందర్, గూడ కిరణ్ దేవర యాకయ్య, బాలకృష్ణ,సృజన్, షబ్బీర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి 12 ఏరియాల్లోనూ ఐ ఎన్ టి యు సి విజయం సాధించడమే లక్ష్యం





- కార్మిక నాయకులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి.. జనక్ ప్రసాద్

జ్యోతినగర్, ఎన్టీపీసీ: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో 12 ఏరియాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి డా. జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం సుదీర్ఘకాలంగా పోరాడుతున్న నాయకులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ సింగరేణి ఐఎన్‌టీయూసీ విస్తృత స్థాయి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. కార్మిక జాతి పిత డా. జి. సంజీవ రెడ్డికి రాజ్యసభ సభ్యునిగా, డా. జనక్ ప్రసాద్‌కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని సమావేశం కోరింది. గోదావరిఖనిలోని సాయి లీల విందు మందిరంలో ఆదివారం సింగరేణి ఐఎన్‌టీయూసీకి చెందిన ఆర్జీ--1, ఆర్జీ--2, ఆర్జీ--3, భూపాలపల్లి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల విస్తృత స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు. జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు, ఏరియా ఉపాధ్యక్షులు, శాఖ కార్యదర్శులు, గని కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా ఏరియాల్లోని గనుల సమస్యలు, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు సంఘాన్ని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జనక్ ప్రసాద్ దిశానిర్దేశం చేశారు.

### కార్మిక సమస్యలకు చట్టసభల్లో బలమైన గొంతుక అవసరం

కార్మిక నాయకులు చట్టసభల్లో లేకపోవడం వల్ల కార్మిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమావేశం అభిప్రాయపడింది. కార్మికుల సంక్షేమం, హక్కులు, ఉద్యోగ భద్రత కోసం నిరంతరం పోరాడుతున్న నాయకులకు చట్టసభల్లో అవకాశం కల్పిస్తే కార్మిక వర్గానికి మరింత బలమైన ప్రాతినిధ్యం లభిస్తుందని పేర్కొంది. కార్మిక సంఘాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించిన జనక్ ప్రసాద్‌కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన డా. జి. సంజీవ రెడ్డికి రాజ్యసభ సభ్యునిగా అవకాశం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

### కార్మికుల అండతో కాంగ్రెస్‌కు 2023లో ఘన విజయం

2014లో రెండు, 2018లో ఐదు అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీకి సింగరేణి కార్మికుల కృషి, ఆశీర్వాదంతో 2023 ఎన్నికల్లో పది అసెంబ్లీ స్థానాలు, నాలుగు పార్లమెంట్ స్థానాలు లభించాయని సమావేశంలో గుర్తు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన ఆరు ఏరియాల్లోనూ గెలిచి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడామని జనక్ ప్రసాద్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో 12 ఏరియాల్లోనూ విజయం సాధించేలా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జనక్ ప్రసాద్ చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వ సహకారం పొందే విధానాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా వైద్య మండలి ప్రక్రియలో అనిశ్చితిని తొలగించడం, అనర్హతకు గురైన కార్మికుల సమస్యలను పరిష్కరించడం, సొంత ఇంటి కలను సాకారం చేయడం, మారుపేర్ల మార్పు, సింగరేణికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హోదా కల్పించడం, నూతన గనుల ప్రారంభం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించుకుంటూ సంఘాన్ని బలోపేతం చేసి ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, ప్రధాన కార్యదర్శి వికాస్ కుమార్ యాదవ్, ముఖ్య నిర్వహణ కార్యదర్శి నరేందర్, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, ఏరియా ఉపాధ్యక్షులు సదానందం, సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, భూమయ్య, పేరం శ్రీనివాస్ తదితర కేంద్ర, శాఖ, గని కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## పీకే రామయ్య క్యాంపులో గిరిజన మహిళలకు చీరల పంపిణీ



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: కత్తెరమళ్ళ రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీకే రామయ్య కాలనీలో 70 మంది గిరిజన మహిళలకు ఆదివారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కత్తెరమళ్ళ రాజలింగయ్య మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం తమ ట్రస్ట్ లక్ష్యమన్నారు. మహిళలకు చీరలు అందజేసి వారి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, నిర్వాహకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యాన్ని లెక్కచేయక ప్రజల కోసం పోరాటం.. ర్యాలీలో అస్వస్థతకు గురైన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : గత మూడు రోజులుగా తీవ్రమైన వైరల్ జ్వరంతో బాధపడుతున్నప్పటికీ, ప్రజల సమస్యలపై పోరాటమే తన బాధ్యతగా భావించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆటో కార్మికుల సమస్యలపై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్రచార వాహనంపై నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గళమెత్తారు. ర్యాలీలో పాల్గొంటున్న సమయంలో ఆయన ఆరోగ్యం క్షీణించి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అయినప్పటికీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటంలో ముందుండటం పట్ల పార్టీ శ్రేణులు ఆయనను అభినందించాయి. ప్రస్తుతం మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. చందర్ త్వరగా కోలుకోవాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు.

## రాజీవ్ యువ వికాసం ఎక్కడ?



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 6:

రాజీవ్ యువ వికాసం, నిరుద్యోగ భృతి హామీలను ప్రభుత్వం అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలక రాజు శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం నేరేడుచర్లలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు విడుదల చేసి మాట్లాడారు. ఎన్నికల హామీలను నెరవేర్చి నిరుద్యోగులు, కార్మికులు, బీసీలు, మహిళలను ఆదుకోవాలని కోరారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ విప్ ను సన్మానించిన స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్/, సెప్టెంబర్ 6 /, అక్షరం న్యూస్.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియామకమైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు కు ప్రభుత్వం తరుపున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో అధికారిక కార్యాలయం కేటాయించడంతో, ఆధివారం రోజు వేద పండితులు మధ్య మంత్రోత్సవాలతో అధికారిక కార్యాలయాన్ని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుమార్ కిషోర్ ప్రభుత్వ విప్ ను శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ కార్యాలయం ప్రారంభం

- **ప్రభుత్వ విప్ విజయరమణారావు ప్రముఖుల శుభాకాంక్షలు.**



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / సెప్టెంబర్ 6 / అక్షరం న్యూస్.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియామకమైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు కు ప్రభుత్వం తరపున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో అధికారిక కార్యాలయం కేటాయించడంతో, ఆధివారం రోజు వేద పండితులు మధ్య మంత్రోత్సవాలతో అధికారిక కార్యాలయాన్నిప్రారంభం చేశారు. ప్రభుత్వ విప్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ తానిపత్రి భాను ప్రసాద్ రావు తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని .ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు కు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బరువు తగ్గాలని చెప్పి అన్నం పూర్తిగా మానేస్తున్నారా.. అలా చేయాల్సిన పనిలేదు.. ఎందుకంటే..?

బరువు తగ్గాలని ప్రయత్నించేవారు ముందుగా అన్నం, రాజ్మా-చావల్ వంటి ఇంటి వంటకాలను తమ ఆహారం నుంచి తొలగించాలని అనుకుంటారు. అయితే బరువు తగ్గడంలో అసలు కీలకమైన విషయం ఏం తింటున్నామన్నదే కాకుండా, ఒక ప్లేట్‌లో ఏ ఆహారాన్ని ఎంత మోతాదులో తీసుకుంటున్నామన్నదే. సరైన పరిమాణంలో ప్రొటీన్, కూరగాయలు, పీచు పదార్థాలు ఉండేలా ప్లేట్‌ను సమతుల్యంగా మార్చుకుంటే, ఇష్టమైన ఇంటి భోజనాన్ని కొనసాగిస్తూనే బరువు తగ్గే ప్రయత్నం చేయవచ్చు. అన్నం ఎక్కువగా, కూరగాయలు లేదా ఇతర పోషక పదార్థాలు తక్కువగా ఉండే భోజనం త్వరగా ఎక్కువ కేలరీలను అందిస్తుంది. అలాగే కడుపు నిండిన అనుభూతి ఎక్కువసేపు ఉండదు. దీనికి బదులుగా అన్నం పరిమాణాన్ని తగ్గించి, ప్రొటీన్, కూరగాయలు, సలాడ్, పెరుగు వంటి వాటిని పెంచడం ద్వారా అదే భోజనాన్ని మరింత సంతృప్తికరంగా మార్చుకోవచ్చ నిపుణులు చెబుతున్నారు.

### ఆటో డ్రైవర్లకు రూ.12 వేల హామీ ఏమైంది?

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి





జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు ఆటో డ్రైవర్లతో భారీ నిరసన చేపట్టారు. రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆటో ర్యాలీ నిర్వహించారు. తిలక్ నగర్ డౌన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రమేష్ నగర్ సెంటర్, కళ్యాణ్ నగర్ చౌరస్తా, ప్రధాన లక్ష్మీ నగర్ ప్రాంతాల మీదుగా కొనసాగింది. అనంతరం ప్రధాన చౌరస్తాలో ఆటో డ్రైవర్లతో కలిసి భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకాలమైనా ఎందుకు అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఆటో కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం తగదని విమర్శించారు. ఇటీవల ఆటో డ్రైవర్లతో జరిగిన చర్చల్లోనూ రూ.12 వేల ఆర్థిక సహాయంపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ప్రభుత్వం పేర్కొనడం హామీల అమలుపై అనుమానాలు కలిగిస్తోందని నాయకులు అన్నారు. ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు మూల విజయరెడ్డి, నాయకులు హరీష్ రెడ్డి, కౌశిక హరి, మేకల సమ్మయ్య యాదవ్, పార్టీ ముఖ్య నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల హక్కుల కోసం సమరశంఖం





- **హామీలు అమలు చేసే వరకు ఉద్యమం ఆగదు**
- **అన్ని జిల్లాల ఉద్యమకారులతో రాష్ట్రవ్యాప్త పోరాటం**
- **తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి శంకర్ గౌడ్**

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను, భవిష్యత్తును పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్ని జిల్లాల ఉద్యమకారులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలో తెలంగాణ ఉద్యమకారుల సమితి జిల్లా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్రను ప్రభుత్వం విస్మరించరాదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.

### రూ.25 వేల పింఛన్.. 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ మాట్లాడుతూ.. ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు పాస్, నెలకు రూ.25 వేల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారికి గౌరవప్రదమైన జీవితం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

### హక్కుల సాధనకు ఐక్య పోరాటం

జిల్లా సదస్సుకు పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, మంథని, బెల్లంపల్లి, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, చెన్నూర్ తదితర నియోజకవర్గాల నుంచి ఉద్యమకారులు తరలివచ్చారు. ఉద్యమకారుల సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. హక్కులు సాధించే వరకు వెనక్కి తగ్గేది లేదని నాయకులు స్పష్టం చేశారు. సభకు రాజయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి పర్వతాలు, మహిళా ఉపాధ్యక్షురాలు అనుముల కళావతి, రాష్ట్ర కార్యదర్శులు సరూప, తూంమ్ పద్మ, సంగం రామగుండం ఇన్‌చార్జి నూతి తిరుపతి, జిల్లా అధ్యక్షుడు కత్తెరమల్ల రమేష్, జిల్లా అధ్యక్షురాలు జాగటి శాంత, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల నారాయణ, పట్టణ అధ్యక్షుడు పొన్నం విజయ్ గౌడ్, అంతరగాం మండల అధ్యక్షుడు నవీన్, పల్లికొండ నర్సింగ్, మంగళారపు తిరుపతి, రేణిగుంట్ల రాజమౌళి, రాచర్ల శ్రీనివాస్, సింగం నాగేష్, కుమారస్వామి, డి.సత్యం, కె.వి.చందు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎంతో ఉపయోగపడే నేత్రదాన సేవలను విస్తరించాలి...

- **సదాశయ శ్రవణ్**

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : నేత్ర, అవయవ, శరీర దానాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతోపాటు నేత్రదాన సేవలను తమ కార్యక్రమాలతో అనుసంధానం చేసేందుకు కృషి చేయాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ సూచించారు. లయన్స్ క్లబ్ మీర్‌పేట హైదరాబాద్ ఆహ్వానం మేరకు ఆగస్టు 6న కుషాయిగూడలోని ఎం.ఎస్. రెడ్డి లయన్ కంటి వైద్యశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు సూర్యప్రకాశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, సదాశయ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పిస్తూ సేవలు అందిస్తోందని వివరించారు. నేత్రదానం ద్వారా మరణించిన వ్యక్తి కళ్లలోని కార్నియాను అవసరమైన వారికి అమర్చి చూపును ప్రసాదించవచ్చని, ఈ సేవపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. మీర్‌పేట లయన్స్ క్లబ్ ప్రతినిధి, సదాశయ ఫౌండేషన్ సభ్యులు జి. సురేష్ బాబు ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమానికి శ్రవణ్ కుమార్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలతో నేత్రదాన సేవలను కూడా అనుసంధానం చేసి ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఇందుకు క్లబ్ కార్యవర్గం సానుకూలంగా స్పందించి, త్వరలో తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. సమావేశంలో ఎం.ఎస్. రెడ్డి లయన్ కంటి వైద్యశాల ద్వారా ఇప్పటివరకు లక్షలాది మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు అందించినట్లు వివరించారు. అలాగే గోదావరిఖని ఎన్ టి పి సి కి చెందిన జి. సురేష్ బాబు తన తల్లి మరణించిన సందర్భంగా కరీంనగర్ వైద్య కళాశాలకు, తన అక్కయ్య మరణించిన సందర్భంగా వరంగల్ వైద్య కళాశాలకు శరీరదానం చేసిన విషయాన్ని తెలిపారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్‌ను లయన్స్ క్లబ్ ప్రతినిధులు సత్కరించారు.



## ప్రజలతో మమేకమైన ఎల్లంకి కమలమ్మ మరణం బాధాకరం

- తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా తోనే
- ఎల్లంకి కమలమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు/సెప్టెంబర్06/అక్షరం న్యూస్:
సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎల్లంకి మధు అమ్మగారు సీపీఐ సీనియర్ నాయకురాలు ఎల్లంకి కమలమ్మ ఆదివారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కమలమ్మ పార్థవ దేహానికి పూలమాల వేసే ఘన నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ వారి కుటుంబం పార్టీకి, పేద ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి ముందుకు నడిపించిన చరిత్ర వారి కుటుంబానికి ఉందని పార్టీలో తారతమ్యం లేకుండా అందరితో మంచిగా ఉండేవారని ఎల్లప్పుడూ ప్రజల పక్షాన అండగా ఉండేవారని పార్టీలకు అతీతంగా అందరితో కలిసి ఉంటే వారని ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారి మరణం ఈ ప్రాంత వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటని వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా , కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం-భద్రాద్రి జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, చంద్ర నరేంద్ర కుమార్, సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, కుమారి,హనుమంతరావు,ఎస్ కే నాగుల్ మీరా. వలమల సామేలు, పోనేకంటి వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, వెంకటప్పయ్య, చెరుకుమల రాజేశ్వరరావు, తాత నరసింహారావు తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నివాళులర్పించారు.

## వెల్ది మోడల్ స్కూల్ కు గర్వకారణం...



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు06: వెల్ది మోడల్ స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కందగట్ల గణేష్ కు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఐదు అవార్డులు లభించడం మోడల్ స్కూల్ కు గర్వకారణంగా ఉందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ అన్నారు. కందగట్ల గణేష్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ టీచర్ అవార్డు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ఉమ్మడి వరంగల్ జిల్లా లయన్స్ క్లబ్ టీచర్ అవార్డు, ఎమ్.వి. రావు పౌండేషన్ సర్వేపల్లి ఉత ।మ ఉపాధ్యాయ అవార్డుతో పాటు టీచర్స్ హబ్ ఇండియా గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డుకు ఎంపికయిన విషయం.. హైదరాబాద్ ని ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో శనివారం ఎన్టీఆర్ టీచర్ అవార్డును అందుకున్న విషయం విదితమే.. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయిన వెల్ది మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు కందగట్ల గణేష్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో పాటు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియ శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబులు ఘనంగా సన్మానించి ఆయనకు అవార్డును ప్రదానం చేశారు. కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్న కందగట్ల గణేష్ ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు , మండల ప్రజలు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



హనుమకొండ/ధర్మసాగర్/ సెప్టెంబర్ 6/అక్షరం న్యూస్:
రోడ్డు ప్రమాదంలో రాంపూర్ గ్రామానికి చెందిన ఇటుక రాజు ఈశ్వర్ అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం రాంపూర్ గ్రామ నివాసి అయిన రాజు ఈశ్వర్(60) రాంపూర్ గ్రామం వైపు నుంచి తన ఇంటికి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే సమయంలో అతివేగంగా వచ్చిన కారు అతనిని ఢీకొట్టడంతో రాజు ఈశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు108 సమాచారంతో అందించడంతో అంబులెన్స్‌లో ఆయనను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు ఈశ్వర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ 'బాకీ కార్డుల' పంపిణీ






రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -06(అక్షరం న్యూస్ )
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ ముస్తాబాద్ మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'బాకీ కార్డుల' పంపిణీ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు దాటిన సందర్భంగా బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది., మహిళకు మహాలక్ష్మి పథకం కింద నెల కు రు. 2500.స్కూటీలు, కల్యాణ లక్ష్మి తులం బంగారం. అంటూ ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేసారన్నారు ఇందులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించిన 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు.అంతకు ముందు పట్టణం లో పడకేసిన పారిశుధ్య నికి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలి

- చిన్న వయసులోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.
- రాజన్న సిరిసిల్ల జిల్లా గర్జనపల్లి విద్యార్థులకు ఓపెన్ హౌస్ పై అవగాహన.
- పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి



పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / సెప్టెంబర్ 6 / అక్షరం న్యూస్.
విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేలా కృషి చేయాలని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం తమ సొంత గ్రామం లో విద్యను అభ్యసించిన ప్రభుత్వ హై స్కూల్ పాఠశాల రాజన్న సిరిసిల్ల జిల్లా గర్జనపల్లి విద్యార్థుల కోరిక మేరకు పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న రామ్ రెడ్డి జిల్లా పరిధిలోని పాలు ప్రాంతాలను సందర్శించేందుకు విద్యార్థులను విహారయాత్రకు తీసుకువచ్చారు. ముందుగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో పరిధిలో విద్యార్థులకు ఓపన్ హౌస్ పై సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, జూలపల్లి ఎస్సై మల్లేష్, సుల్తానాబాద్ అదనపు ఎస్సై ఎస్సై అశోక్ రెడ్డి లు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో ఉన్న ఫిర్యాదులు రిసెప్షన్ కౌంటర్, రైటర్ రూమ్, సీఐ విధులు నిర్వహించే ఛాంబర్ తో పాటు ఎస్సై విధులు నిర్వహించే సాంబార్ పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశాలను విద్యార్థులకు చూపిస్తూ క్షుణ్ణంగా వివరించారు. అనంతరం నిందితులను ఉంచే గదుల తో పాటు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను విద్యార్థులకు చూపిస్తూ వివరించారు. అనంతరం డిసిపి భూక్య రామ్ రెడ్డి విద్యార్థులను పోలీస్ స్టేషన్ లో చూసిన వాటిపై అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు వివిధ ప్రశ్నలు వేయగా వాటికి సమాధానాలు ఇచ్చారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ, తమ సొంత గ్రామంలో తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తమ పరిధిలోని వివిధ ప్రాంతాలపై అవగాహన కల్పించి శ్రీ భూమా నాయక్ భూక్య గారి సామాజిక సేవ సంస్థ శ్రీ సీతారాం నాయక్ తండ గర్జనపల్లి అధ్యక్షురాలు విజయ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని విద్యార్థులు చిన్నతనం నుండి లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేలా విద్యను అభ్యసించాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలు న్యాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు తమ సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం, డిసిపి కార్యాలయం ఎన్టిపిసి లను సందర్శించడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని పోలీసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోతలు లేని 24 గంటల విద్యుత్ కోసం బీఆర్ఎస్ సమరభేరి





- దర్శించర్ల సబ్‌స్టేషన్ వద్ద నాయకుల ధర్నా..

సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 6: రైతులకు కోతలు లేని 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండలం దర్శించర్ల సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సాగుకు విద్యుత్ అత్యంత కీలకమని, విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్, 3వ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి యశోద రాములు, మాజీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, ఇనుపాల పిచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, ఇంజమూరి, చిట్యాల శ్రీనివాస్, దర్శించర్ల బీఆర్ఎస్ నాయకులు పార్థనబోయిన నాగరాజు, పత్తేపురం వెంకటేశ్వర్లు, రాంబాబు, అనిల్, నరేష్, శ్రీను, సోమేశ్వరరావు, చిన సైదులు, వసంత రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా ప్రత్యేక ప్రచార దినోత్సవం

- రెవెన్యూ అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించాలి.
- హుజురాబాద్ రెవెన్యూ అధికారిని జాల కుమారి



కరీంనగర్/జమ్మికుంట/ సెప్టెంబర్ 06/అక్షరం న్యూస్: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ప్రచార దినోత్సవ కార్యక్రమం జమ్మికుంట పట్టణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి జాల కుమారి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అధికారి, ఓటరు జాబితా సవరణ పనుల పురోగతిపై బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఓటరు జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకోవాలనుకునే వారికి, తప్పుల సవరణ, చిరునామా మార్పులు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బూత్ స్థాయి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అర్హుడైన ఓటరు మిగిలిపోకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి. సుధాకర్ , డిప్యూటీ తహశీల్దార్ శంకర్ , గిర్దావర్ సత్యనారాయణ , గ్రామ పంచాయతీ అధికారులు శ్రావణ్, రాజ్ కిరణ్, హరీష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదో వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

- పేదల సొంతింటి కల నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 06/అక్షర న్యూస్ : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ ఐదో వార్డులోని పిట్టలవాడలో ఇటీవల మంజూరైన గృహ నిర్మాణదారులైన బిట్ల స్వప్న, బుర్రి లక్ష్మిలను కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ సన్మానించారు. అనంతరం వారి నూతన గృహ నిర్మాణం కోసం ముగ్గు పోసి నూతన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని, సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతాయని చెప్పేందుకు ఇది నిదర్శనమన్నారు. మహిళలకు ఉచిత బస్సు, ఆ బస్సులకు యజమానులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేయడం మనం చూస్తున్నామన్నారు. ప్రతి పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం ఇవ్వడం జరిగిందని, గృహ జ్యోతి పథకం కింద రెండు వందల యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళు మంజూరు చేయడం, రైతులకు సన్న వడ్లకు ఐదు వందల రూపాయలు ఇవ్వడం, రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పెన్షన్లు మంజూరు చేస్తున్నామని, రాబోయే కాలంలో తమ నాయకుడు ఒడితెల ప్రణవ్ బాబు హుజురాబాద్ శాసనసభ స్థానం నుంచి గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ 420 హామీలు 6గ్యారెంటీలు అమలు చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో




ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్06అక్షరం న్యూస్

ఓదెల మండలంలోనిమడక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పూర్తయిన కూడా 420హామీలు 6గ్యారంటీలు అమలు చేయాలని పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులైనా కూడా ఇచ్చిన 420దొంగ హామీలు ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేయకపోతే పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. అదేవిధంగా ఈరోజు నిరసన కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది పేద ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. డెంగ్యూ మలేరియా సెల్యులైటిస్ అనే వ్యాధులతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే గ్రామాలలో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని, గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని పేద ప్రజలనూ ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్నప్పుడు స్వచ్ఛ శుక్రవారం, పల్లె ప్రగతి పట్టణ ప్రగతికి ఎన్నో నిధులు కేటాయించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు నోముల ఇంద్రారెడ్డి,ఆవుల రవీందర్,గోషిక లింగమూర్తి,గోషిక నరేష్,అసరి కుమార్,గిద్దెమారి రమేష్,తుడి సంపత్,సౌదరి రమేష్,గడ్డం శ్యాం కుమార్,నవీన్,శ్రీకాంత్ తదితరులు వున్నారులి

## జమ్మికుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గా దొగ్గల భాస్కర్ నియామకం..

- నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు,మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ..
- కృషి చేసిన వొడితల ప్రణవ్ బాబు ధన్యవాదాలు.



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 06/ అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గా వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన దొగ్గల భాస్కర్ ను నియమిస్తూ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ లేఖ విడుదల చేశారు. తన నియమానికి కృషి చేసిన రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు,మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్య నారాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా నన్ను గుర్తించి నాకు ఈ బాధ్యత అప్పగించారని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని తెలిపారు.

## పేద వృద్ధ మహిళలకు మధురమ్మ ట్రస్టు చేయూత..

- మహిళలకు చీరల పంపిణీ



కరీంనగర్/హుజూరాబాద్/సెప్టెంబర్ 06/అక్షరం న్యూస్: : పేదలు, వృద్ధులకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ సూచించిన 40 మంది పేద వృద్ధ మహిళలకు ట్రస్టు నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, సర్పంచ్ కోడిగూటి కిరణ్ చేతుల మీదుగా చీరలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోడిగూటి కిరణ్ మాట్లాడుతూ వృద్ధులకు సమయానికి ఆహారం అందేలా చూడడంతో పాటు, వారి ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అవసరమైన సహాయం అందించాలని అన్నారు. వృద్ధుల శేష జీవితాన్ని సంతోషంగా గడిపేలా చూడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పేదలకు చీరలు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మధురమ్మ ట్రస్టును అభినందిస్తున్నామని, గ్రామంలోని పేద వృద్ధ మహిళలకు చీరలు అందించినందుకు ట్రస్టు నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. సామాజిక సేవలో భాగంగా పేద వృద్ధ మహిళలకు ట్రస్టు అందించిన సహకారం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కే శ్రీధర్ రెడ్డి, జీవన్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యాదవ సంఘం నూతన అధ్యక్ష నియామకం



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 06 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో యాదవ కుల బాంధవల సమావేశం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా యాదవ సంఘం అభివృద్ధి చెందడం కోసం యాదవులంతా ఏకం కావాలనే ఉద్దేశంతో ఆదివారం సమావేశం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులను ఉపాధ్యక్షులను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు యాదవ సంఘం నూతన అధ్యక్షుడు గా బండారి సురేష్ యాదవ్ ఉపాధ్యక్షుడిగా మర్రి లింగయ్య, యాదవ్ సెక్రటరీగా బండారి తిరుపతి యాదవ్ మరియు ఆరుగురు సభ్యులను బండారి మల్లయ్య, యాదవ్ మర్రి చంద్రయ్య, యాదవ్ బండారి ఐలయ్య, యాదవ్ మర్రి సంపత్, యాదవ్ సల్పాల ప్రశాంత్ యాదవ్, మర్రి పవన్ యాదవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అదేవిధంగా యాదవ సంఘం అభివృద్ధి కొరకు యాదవ సంఘం నాయకులతో కలిసి అదేవిధంగా మండల నాయకులు జిల్లా నాయకులతో కలిసి యాదవ సంఘం అభివృద్ధికి యాదవులకు. రావలసిన సంక్షేమ పథకాలు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. సంఘం అభివృద్ధి కొరకు యాదవ సంఘం సభ్యులు అందరూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ప్రజా పాలన కాదు.. ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం సిరిసేడు సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్




కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 06/అక్షర న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు మండలంలోని సిరిసేడు గ్రామంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్ మాట్లాడుతూ.. ఆరు హామీల పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ల పెంపు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీలు, విద్య భరోసా కింద ఐదు లక్షల రుణం, రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువతను మోసం చేశారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు నెలకు రెండు వేల ఐదు వందలు అందిస్తామని మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా ఆరు హామీలు అమలు కాలేదని సిగ్గుచేటని అన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జేకే, చిన్నరాయుడు, ముస్తఫా, దామోదర్, చిరంజీవి, తారక్, మురళి, అనిల్, శేఖర్, జితేందర్, సంపత్, పరుశరామ్, ప్రమోద్, రాజు, చంద్రమౌళి, అరవింద్, శివ, జానీ, రాకేష్, సధి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- జమ్మికుంట మున్సిపలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 06/ అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్య పాలనను నిరసిస్తూ, భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు జమ్మికుంట పట్టణంలో ఆటో కార్మికులకు మద్దతుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొని ఆటో కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆటో కార్మికుల జీవన పరిస్థితులు రోజురోజుకూ దయనీయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ సంపాదనతో కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో కార్మికులకు ఆదాయం తగ్గిపోవడంతో ఆటో కిస్తీలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువుల ఖర్చులు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఆటో కార్మికులు, పేదలు, మధ్యతరగతి ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వైఫల్య పాలన సాగిస్తోందని విమర్శించారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో ఆటో కార్మికులకు అందిన సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన పన్నెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలని, ఆటో కార్మికులకు సబ్సిడీ రుణాలు అందించాలని, ఆధునిక ఎలక్ట్రిక్ ఆటోలు అందించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలని చైర్మన్ సూచించారు. కేవలం ఇతర కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా కష్టపడి జీవిస్తున్న ఆటో కార్మికులు, చిరు వ్యాపారులు, కార్మిక వర్గాల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం భారత రాష్ట్ర సమితి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, సహకార సంఘం చైర్మన్ పోనగంటి సంపత్, పొడేటి రామస్వామి, పోల్నేని సత్యనారాయణ రావు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్, భారత రాష్ట్ర సమితి నాయకులు, ఆటో యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రసమయి నోరు అదుపులో పెట్టుకో లేకపోతే తగిన బుద్ధి చెబుతాం తస్మాత్ జాగ్రత్త

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రవణ్



కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 06/ అక్షరం న్యూస్:

మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు రసమయి బాలకిషన్ ఒక చదువుకున్న అజ్ఞాని అని చదువుకు తగ్గ సంస్కారం లేని సంస్కార హీనుడని మండిపడ్డారు. మచ్చలేని కవ్వంపల్లి కుటుంబం పై అర్థరహిత విమర్శలు చేసే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. కవ్వంపల్లి తల్లిదండ్రులు మున్సిపాలిటీ లో పనిచేసి పోషించారని వారి పోషణ పట్ల కూడా పోషించే విధానాన్ని కించపరిచి దళితుల, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీల్లో పనిచేసే కార్మికులను సైతం కించపరిచే విధంగా మాట్లాడిన నీకు సరైన బుద్ధి చెప్తామని అన్నారు. ఉద్యమ సమయంలో గోషి, గొంగళి తో వచ్చి మానకొండూర్ టికెట్ కోసం కెసిఆర్ కుటుంబాన్ని బెదిరించి వారికి వ్యతిరేకంగా పాటలు పాడతానని సావు డప్పు కొడతానని బెదిరింపులకు గురి చేసింది నిజం కాదా? మొదటి నుండి నీ బ్రతుకంత బెదిరిపులేనని, నువ్వు సాంస్కృతిక సారథిగా ఉన్న సమయంలో ఎంతో మంది ఉద్యమ కారుల పొట్టకొట్టావని నిజమైన కళాకారులను మోసంచేసి,నకిలీ ఉద్యమ కారులకు ఉద్యోగాలు అమ్ముకున్న చరిత్ర నీది కాదా? అలాంటి చరిత్ర కలిగిన నువ్వు కవ్వంపల్లి కుటుంబం గురుంచి అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని కవ్వంపల్లి కుటుంబ సభ్యుల కాలిగోటితో సమానం నువ్వు , ఉద్యోగాల పేరిట ఎంతో మంది అమాయక అమ్మాయిల జీవితాలతో ఆడుకున్న ఒక మూర్ఖుడివి నువ్వా కవ్వంపల్లి విమర్శించేది ఖబర్దార్ బిడ్డ ఇంకోసారి కవ్వంపల్లి గురించి అడ్డగోలుగా విమర్శిస్తే నాలుక చిరుతామని మూర్ఖుడిలా ప్రవర్తిస్తే అదే రీతిలో ఘాటైన సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఉద్యమ సమయంలో చెప్పులు గతిలేని నీకు ఫామ్ హౌస్ లు, కోళ్ల ఫారాలు, ఎకరాల కొద్ది భూములు ఎలా వచ్చాయో తెలపాలని డిమాండ్ చేశారు.

## రత్నమ్మ మరణం కుటుంబానికి తీరని లోటు

- బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 6/ అక్షరం న్యూస్–: : మాతృమూర్తి రత్నమ్మ మరణం శ్రీనివాస చారీ కుటుంబానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పట్టణం, సఫాయి బస్తీకి చెందిన తన సహచర మిత్రుడు శ్రీనివాస చారి తల్లి రత్నమ్మ ఇటీవల మృతిచెందగా, ఆదివారం వారి గృహాన్ని కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రత్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ.. రత్నమ్మ ఆకస్మికంగా మృతిచెందిన సమయంలో తాము పార్టీ ముఖ్య సమావేశాల నిమిత్తం ఢిల్లీ పర్యటనలో ఉండటం వల్ల అంత్యక్రియలకు రాలేకపోయామని విచారం వ్యక్తం చేశారు. మాతృవియోగం కలిగించిన బాధ వర్ణనాతీతమైనదని, ఈ విషాదం నుంచి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని, కష్టకాలంలో మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆయన ఓదార్చారు.

## నేడు సిపిఐ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం

- గిరిజన యువతీ శిరీష హత్యోదంపై కార్యాచరణ.
- రాజకీయ, ప్రజా, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / సెప్టెంబర్ 6 / అక్షరం న్యూస్ – : ములకలపల్లి మండలం, కౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతీ హత్యా, అత్యాచారం ఘటనపై రాజకీయ, ప్రజా, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11.30గంటలకు సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగం చేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్న ఆదివాసీ బిడ్డను అత్యంత కిరాతకంగా హతమార్చడం హేయమైన చర్య అని, మానవ సమాజానికే మచ్చ అని, ఇలాంటి దారుణాలపై ప్రతిఒక్కరు స్పందించాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో కార్యాచరణ రూపొందించి బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేవరకు ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. రాజకీయపక్షాలు, ప్రజా, సామాజిక సంఘాలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సాబీర్ పాషా కోరారు.

## ములకలపల్లిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 6/అక్షరం న్యూస్–:

ములకలపల్లి మండలంలో అల్లు అర్జున్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకా (హెచ్‌పీవీ వ్యాక్సిన్) అవగాహన పోస్టర్‌ను ఆదివారం ఘనంగా విడుదల చేశారు. ములకలపల్లి పోలీస్ స్టేషన్‌లో మండల ఉప నిరీక్షకులు (ఎస్సై) చేతుల మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రారంభమైంది.అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చేతుల మీదుగా కూడా ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆరోగ్య రక్షణ, ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థినులకు మరియు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమాన సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాముల జానకి రాములు, ఉపాధ్యక్షుడు కొట్టే శేషు, సభ్యులు పువ్వాళ అశోక్, నందిపాటి ముతేష్, కొత్తపెల్లి రాము పాల్గొన్నారు.



# ఆయిల్‌పామ్‌తో రైతులకు లాభాల పంట







- గెలల ధర రూ.24 వేలకు పైగా.. రైతుల్లో పెరిగిన నమ్మకం
- రైతు సంక్షేమానికి మంత్రి తుమ్మల కృషి అభినందనీయం: ఎమ్మెల్యే జారె

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 6 / అక్షరం న్యూస్ : ఆయిల్‌పామ్ సాగును రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరించి రైతులకు అధిక ఆదాయం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నారంవారిగూడెంలోని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ప్రాంతీయ కార్యాలయ పరిధిలోని ఆయిల్‌పామ్ మొక్కల నర్సరీలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మంత్రి ప్రారంభించారు.

### ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును మరింత విస్తరించేందుకు రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. నాణ్యమైన మొక్కల పంపిణీతో పాటు బిందు సేద్యానికి రాయితీలు, ఎరువులు, సస్యరక్షణ చర్యలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. ఆయిల్‌పామ్ సాగు దీర్ఘకాలికంగా రైతులకు మంచి ఆదాయాన్ని అందించే పంటగా మారుతోందని పేర్కొన్నారు. సాగులో అవసరమైన సాంకేతిక సహకారం, ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిస్తూ ఆయిల్‌పామ్ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### రూ.24 వేలకు పైగా గెలల ధర

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయిల్‌పామ్ గెలల ధర గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలల ధర రూ.24 వేలకు పైగా పలుకుతోందని తెలిపారు. ధరలో తగ్గుదల లేకుండా క్రమంగా పెరుగుతుండటంతో రైతుల్లో నమ్మకం పెరిగిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

### మంత్రి తుమ్మల కృషికి అభినందనలు

ఆయిల్‌పామ్ రైతులకు మంచి ధర లభించేలా కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే జారె ప్రత్యేకంగా అభినందించారు. రైతుల పక్షాన నిలబడి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతుల ఆదాయం పెంచే పంటలను ప్రోత్సహిస్తూ సాగుకు అవసరమైన రాయితీలు, ఎరువులు, బిందు సేద్యం, సస్యరక్షణ చర్యలు, ఇతర సౌకర్యాలను అందిస్తున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతుల జీవితాల్లో సిరులు కురుస్తున్నాయని అన్నారు.కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఆయిల్‌పామ్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, అశ్వారావుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, రావు గంగాధర్‌రావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# పల్లెల అభివృద్ధి పడకేసింది..





- కాంగ్రెస్ పాలనపై మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆగ్రహం.


సంగారెడ్డి జిల్లా/ కంగ్టి / సెప్టెంబర్ 6/ అక్షరం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, పల్లెల పురోగతి పూర్తిగా ఆగిపోయిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే, మహారెడ్డి భూపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో పర్యటించిన ఆయన క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించి స్థానిక ప్రజల అసంతృప్తి ని చూసి ప్రభుత్వంపై మండిపడ్డారు.ఎన్నికలకు ముం దు "మార్పు తెస్తాం, పల్లెలను అభివృద్ధి చేస్తాం" అని మాయమాటలు, అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు గ్రామాలను పూర్తి గా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. పల్లెల్లో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసిందని, ఎక్కడ చూసినా చెత్తాచెదారం పే రుకుపోయిందని ఆరోపించారు. గ్రామపంచాయతీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, అవసరమైన నిధు లు విడుదల కాకపోవడంతో అభివృద్ధి పనులన్నీ నిలి చిపోయాయని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తూ.. ప్రతి గ్రామం లో డంపింగ్ యార్డులు, గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనా లు వంటి మౌలిక వసతులు కల్పించి చూపుల కందేలా ప్రగతి సాధించామని వివరించారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బందికి గౌరవ వేతనాలు అందిస్తూ అండగా ని లిచామని చెప్పారు. మరి ఇప్పుడు పల్లెలను పట్టించు కోని ఈ ప్రభుత్వానికి ప్రజలు పన్నులు ఎందుకు చెల్లిం చాలని ఆయన నిలదీశారు.తడ్కల్ గ్రామంలో పారిశు ద్ధ్య లోపానికి, నిధుల నిలిచివేతకు గల కారణాలపై స్థా నిక ఎమ్మెల్యే సంజాయిష ఇవ్వాలని, ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని భూపాల్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ప్రజలు ఓట్లేసింది ప్రచారాలు, ఫ్లెక్సీలు, ప్రసంగాల కోసం కాదని, ఆచరణాత్మక పరిష్కారాలు, ప్రగతి కోసమని హితవు పలికారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజల కళ్లలో కనిపిస్తున్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తీరి, నిధులు విడుదలయ్యే వరకు, పల్లెల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

## బరువు తగ్గాలని చెప్పి అన్నం పూర్తిగా మానేస్తున్నారా.. అలా చేయాల్సిన పనిలేదు.. ఎందుకంటే..?

బరువు తగ్గాలని ప్రయత్నించేవారు ముందుగా అన్నం, రాజ్మా-చావల్ వంటి ఇంటి వంటకాలను తమ ఆహారం నుంచి తొలగించాలని అనుకుంటారు. అయితే బరువు తగ్గడంలో అసలు కీలకమైన విషయం ఏం తింటున్నామన్నదే కాకుండా, ఒక ప్లేట్‌లో ఏ ఆహారాన్ని ఎంత మోతాదులో తీసుకుంటున్నామన్నదే. సరైన పరిమాణంలో ప్రొటీన్, కూరగాయలు, పీచు పదార్థాలు ఉండేలా ప్లేట్‌ను సమతుల్యంగా మార్చుకుంటే, ఇష్టమైన ఇంటి భోజనాన్ని కొనసాగిస్తూనే బరువు తగ్గే ప్రయత్నం చేయవచ్చు. అన్నం ఎక్కువగా, కూరగాయలు లేదా ఇతర పోషక పదార్థాలు తక్కువగా ఉండే భోజనం త్వరగా ఎక్కువ కేలరీలను అందిస్తుంది. అలాగే కడుపు నిండిన అనుభూతి ఎక్కువసేపు ఉండదు. దీనికి బదులుగా అన్నం పరిమాణాన్ని తగ్గించి, ప్రొటీన్, కూరగాయలు, సలాడ్, పెరుగు వంటి వాటిని పెంచడం ద్వారా అదే భోజనాన్ని మరింత సంతృప్తికరంగా మార్చుకోవచ్చు నిపుణులు చెబుతున్నారు.

### అన్నం పరిమాణాన్ని తగ్గించాలి..



ఉదాహరణకు, బరువు పెరగడానికి దారితీసే ప్లేట్‌లో 2 కప్పులు అంటే సుమారు 500 మిల్లీలీటర్ల అన్నంతోపాటు కేవలం ఒక చిన్న కటోరి (100 మిల్లీలీటర్లు) రాజ్మా, కొద్దిగా సలాడ్ ఉంటుంది. ఈ ప్లేట్‌లో ఎక్కువ భాగం పిండి పదార్థాలే ఉంటాయి. ఇవి త్వరగా జీర్ణమవడం వల్ల కొద్దిసేపటికే మళ్లీ ఆకలి వేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అదే భోజనాన్ని బరువు తగ్గడానికి అనుకూలంగా మార్చాలంటే అన్నం పరిమాణాన్ని ఒక కటోరి (100 మిల్లీలీటర్లకు) తగ్గించాలి. అదే సమయంలో ప్రొటీన్‌ను పెంచేందుకు ఒక పెద్ద బౌల్ (200 మిల్లీలీటర్లు) మందమైన రాజ్మాను తీసుకోవాలి. దీనికి తోడు ఒక కటోరి పెరుగు, ఒక కటోరి సొరకాయ కూర, పెద్ద మొత్తంలో కచుంబర్ సలాడ్‌ను ప్లేట్‌లో చేర్చాలి.

## అక్రమ మద్యం కేసులో పట్టుబడిన ఆటోకు వేలం

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

రామగుండం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం కేసులో పట్టుబడిన ఆటోను ఈ నెల 8న వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. జిల్లా మద్య నిషేధ, అబ్కారీ అధికారి పెద్దపల్లి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు రామగుండం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సరిత వెల్లడించారు.వేలంలో పాల్గొనదలిచిన ఆసక్తిగల వ్యక్తులు ఉదయం 9 గంటలకు రామగుండం ఎక్సైజ్ స్టేషన్‌కు చేరుకుని, 50 శాతం ముందస్తు డిపాజిట్ (ఈఎండీ) చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని అధికారులు సూచించారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం రామగుండం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 6 / అక్షరం న్యూస్–:

సెప్టెంబర్ 7 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## భక్తిశ్రద్ధలతో జష్న్-ఎ-ఈద్ మిలాద్-ఉన్-నబీ జల్సా




జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్: రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖనిలో తంజీమ్ అహ్లే సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో జష్న్–ఎ–ఈద్ మిలాద్–ఉన్–నబీ జల్సా కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ముస్లిం షాదీఖానాలో జరిగిన ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ బోధకుడు ముఫ్తీ గులాం జిలాని అజహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఫ్తీ గులాం జిలాని అజహరి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మానవాళికి ఆయన అందించిన సందేశాలు, చూపిన మార్గం గురించి వివరించారు. ప్రేమ, సోదరభావం, మానవత్వం, శాంతి వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.కార్యక్రమం అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ జల్సాలో గోదావరిఖని పట్టణంలోని వివిధ మసీదుల అధ్యక్షులు, ఇమాములు, ఎన్టీపీసీ కార్పొరేటర్ షాహెదా ఆసిఫ్, గాంధీనగర్ కార్పొరేటర్ మిర్జా ఫజల్ బేగ్, ఫైవ్ ఇంక్లైన్ కార్పొరేటర్ షేక్ బాబు, తంజీమ్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ, ప్రధాన కార్యదర్శి మీర్ జాకీర్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ జానీ, మహమ్మద్ ముబీన్, మహమ్మద్ హాసన్, కోశాధికారి షేక్ హుస్సేన్ బాజీ, కార్యనిర్వహణ కార్యదర్శి సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మువ్వా విజయ్‌బాబు జన్మదిన వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 6/ అక్షరం న్యూస్–:

ములకలపల్లి మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో మువ్వా విజయ్‌బాబు పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గాడి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శనగపాటి రవి, గాడి కేతన్ రెడ్డి, హరిలతో పాటు పాఠశాల విద్యార్థులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ జర్నలిస్టుల సంఘంనూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





- జర్నలిస్టులకు క్రమశిక్షణ చాలా అవసరం: రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైసల్.
- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి.

సంగారెడ్డి జిల్లా/ నారాయణఖేడ్/ సెప్టెంబర్ 6 / అక్షరం న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యతను కాపాడే లక్ష్యంతో జర్న లిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ మేరకు ఈ సమావేశానికి జిల్లా ఎలక్ట్రాని క్ మీడియా అధ్యక్షుడు సయ్యద్ఆసిఫ్ అధ్యక్షతన కొన సాగింది కాగా నియోజకవర్గంలోని అన్ని మండలాల జ ర్నలిస్టులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు.ఆదివారం నారాయణఖేడ్ లోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జె యు ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే పై సల్, జిల్లాఅధ్యక్షుడు బండారుయాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టులకు వృత్తిలో క్రమశిక్షణ చాలా అవసరమని, ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా వార్త సేకరణ చేయాలని సూచించారు.నారాయణఖేడ్ నియోజకవర్గ జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

కాగా నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల సంక్షేమం, ఐ క్యతను కాపాడే లక్ష్యంతో జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ని యోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు సమా వేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.ఈ నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా ఎం.ఎ. అలీమ్, అధ్యక్షులుగా జి. సత్యనారాయణ, ప్ర ధాన కార్యదర్శిగా కె. భూమయ్య బాధ్యతలు స్వీకరిం చారు.ఉపాధ్యక్షులుగా బిరాదర్ సంగప్ప మనుర్. సం గారెడ్డి నారాయణఖేడ్. నుకాల రాజేశ్వర్ కంగ్టి. రమేష్ గౌడ్ కల్హేర్, జి. విట్టల్ ఎన్నికయ్యారు. కోశాధికారిగాఎం. ఎ. నాతిక్ బాధ్యతలు చేపట్టారు.సహాయ కార్యదర్శు లుగా లింగాపురం అంజయ్య, రషీద్, జైపాల్ రెడ్డి, ఎండీ ఫహీమ్; సంస్థ కార్యదర్శులుగా కె.సంతోష్ చారి , వీరా రెడ్డి ఎంపిక కాగా; కార్యవర్గ సభ్యులుగా ఎం.ఎ. సత్తార్, శరణప్ప, శంకర్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూ తనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జ ర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరి రక్షణకు, జర్నలిస్టుల మధ్య పరస్పర సహకారాన్ని పెం పొందించడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతా మని వారు పేర్కొన్నారు.

# దశాబ్దాల కల సాకారం..మారెళ్ళపాడు లిఫ్టులో గోదావరి పరవళ్లు

- 16 వేల ఎకరాలకు సాగునీరు..
- మంత్రి తుమ్మల కృషికి ఫలితం.
- విజయవంతమైన ట్రయల్ రన్..
- రైతన్నల్లో హర్షాతిరేకాలు.
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యక్ష పర్యవేక్షణతో గడువులోగా పూర్తి.



భద్రాద్రి కొత్తగూడెం / మణుగూరు / సెప్టెంబర్ 6/ అక్షరం న్యూస్ –:

మణుగూరు, అశ్వాపురం మండలాల రైతుల కళ్లలో దశాబ్దాలుగా మెరుస్తున్న ఆశ నేడు సాకారమైంది. వానలు సరిగా కురవక, భూగర్భ జలాలు అడుగంటి బీడుగా మారిన భూములకు గోదావరి తల్లి నీరు అందించాలన్న రైతన్నల చిరకాల వాంఛ మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రూపంలో నెరవేరింది. ఈ పథకం ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి కావడంతో మణుగూరు, అశ్వాపురం మండలాల పరిధిలోని 16 వేల ఎకరాలకుపైగా ఆయకట్టుకు ఇక సాగునీటికి కొదవ ఉండదన్న భరోసా లభించింది.

### మంత్రి తుమ్మల కృషి ఫలించింది.

సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నాటి నుంచే ఈ ప్రాంత రైతుల గోడు తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తుమ్మలచెరువుతో పాటు అశ్వాపురం మండలాన్ని సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో మారెళ్ళపాడు ప్రాజెక్టు ప్రతిపాదనలకు ప్రాణం పోశారు. మొదటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడే అంచనాలు రూపొందించి, రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రతిపాదనలకు మంజూరు తెప్పించారు. అప్పటి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శంకుస్థాపన చేసినా, ప్రభుత్వం మారడంతో ప్రాజెక్టు మూలనపడుతుందేమోనని రైతులు ఆందోళన చెందారు. అయితే రైతు పక్షపాతిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి కావడంతో పరిస్థితి మారింది. ఒకటికి పదిసార్లు ప్రాజెక్టును సందర్శించి, అధికారులను పరుగులు పెట్టించి పనులు పూర్తి చేయించారు.

### ఎమ్మెల్యే నిరంతర పర్యవేక్షణ.

పనులు గడువులోగా పూర్తయ్యేలా చూడాలంటూ మంత్రి తుమ్మల.. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు బాధ్యత అప్పగించారు. ఆగస్టు నెలాఖరుకల్లా తుమ్మలచెరువుకు నీళ్లు అందించి తీరాలన్న మంత్రి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దాదాపు 20 రోజులపాటు రేయింబవళ్లు ప్రాజెక్టు వద్దే మకాం వేసి పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఫలితంగా నిర్ణీత గడువులోగానే ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది.

### రైతుల్లో ఆనందోత్సాహాలు.

దశాబ్దాల కల నెరవేరడంతో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన పనులను సైతం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఇంకా సాగునీరు అందని ఆయకట్టు రైతులను ఆదుకోవాలని రైతుల తరపున పినపాక నియోజకవర్గ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తుమ్మల వీరాభిమాని కోలేటి భవానీశంకర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు.

### ప్రాజెక్టు ముఖచిత్రం..

మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని సుమారు 16,180 ఎకరాలకు సాగునీరు అందనుంది. రూ.113.17 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకంలో మెయిన్ కెనాల్ పొడవు 9.850 కి.మీ. ఉండగా, తొలిదశలో 7 వేల ఎకరాలకు నీరందించే ఏర్పాట్లు చేశారు. సీతారామ మెయిన్ కెనాల్ నుంచి ఎత్తిపోతల ద్వారా ఈ నీటిని అందిస్తారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర పర్యవేక్షణతో ప్రాజెక్టు తుది రూపు సంతరించుకుంది.

# సింగరేణి పరిరక్షణ.. 12వ వేతన కమిటీ సాధనకు ఉద్యమం

- 8న గోదావరిఖనిలో జరిగే సదస్సును విజయవంతం చేయాలి: యాదగిరి సత్తయ్య




జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణతో పాటు 12వ వేతన కమిటీ సాధన కోసం ఈ నెల 8న గోదావరిఖనిలో నిర్వహించనున్న సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య పిలుపునిచ్చారు.

ఆదివారం ఉదయం రామగుండం ఏరియా–1 పరిధిలోని ఓసీపీ–5 కార్మికులను కలిసి సదస్సుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సులో విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సంస్థలో రాజకీయ జోక్యాన్ని అరికట్టడం, వాటాల పునర్వ్యవస్థీకరణ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిల చెల్లింపు వంటి అంశాలపై కార్మికుల తరఫున పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కోలిండియా తరహాలో సింగరేణి కార్మికులకు అలవెన్సులపై ఆదాయ పన్ను భారం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంస్థ నిధుల వినియోగం, జిల్లా ఖనిజ ఫౌండేషన్ నిధులు, సామాజిక భద్రతకు సంబంధించిన నిధులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న అంశాలపై కూడా సదస్సులో చర్చించి, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు.12వ వేతన కమిటీ ఏర్పాటుపై దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో కోల్ ఇండియా యాజమాన్యం కేంద్ర మంత్రిత్వ శాఖతో చర్చించి కమిటీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 11వ వేతన కమిటీ కాలపరిమితి 2026 జూన్ 30తో ముగిసిందని, జూలై 1 నుంచి 12వ వేతన కమిటీ కాలం ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు కమిటీ ఏర్పాటు చేయకపోవడం యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు.ఈ సమస్యలపై కార్మికులంతా ఐక్యంగా గళమెత్తాల్సిన అవసరం ఉందని, సెప్టెంబర్ 8న గోదావరిఖనిలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగే సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సత్తయ్య విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు కర్రావుల మహేష్, ఏరియా కార్యదర్శి మేడ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో వినాయక చవితి నిర్వాహకులకు సమావేశం



మద్నూర్ / సెప్టెంబర్ 06 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

ఉమ్మడి మద్నూర్, డోంగ్లీ మండలాల గ్రామాలలో నిర్వహించునటువంటి వినాయక చవితి నిర్వాహకులు అధ్యక్షులు, ప్రతినిధులు పీస్ కమిటీ నిర్వహణకు అందరు తప్పకుండ పాల్గొనాలని మద్నూర్ ఎస్. ఐ. మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ( తేది 07) నాడు మద్నూర్ కేంద్రంలోని రైతు వేదిక కేంద్రంలో ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పార్చడం జరిగిందని తెలిపారు. ఈ పీస్ కమిటీ కార్యక్రమం లో అందరు పాల్గొని పోలీస్ సిబ్బంది సూచించునటువంటి సలహాలు సూచనలు పాటించి ఉమ్మడి మండలాల్లో వినాయక చవితి కార్యక్రమం భక్తి భావం తో, సోదర భావం తో అందరు కలిసి మెలిసి నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని కోరారు. ఈ పిస్ కమిటీ కార్యక్రమం లో పాల్గొని గణేష్ ఉత్సాహవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు.

## ఆధ్యాత్మికత.. ఆత్మీయత.. ఆనందం

- తాటిపాముల కుటుంబ సభ్యుల శ్రావణమాస వన భోజన మహోత్సవం



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని తాటిపాముల కుటుంబ సభ్యులు ఆదివారం దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం కుటుంబ సభ్యులంతా కలిసి వన భోజన కార్యక్రమంలో పాల్గొని ఆహ్లాదకరంగా గడిపారు. సాయంత్రం 5 గంటల వరకు ఆటపాటలతో సందడిగా గడుపుతూ చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందాన్ని పంచుకున్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయత, అనుబంధాలను మరింత బలోపేతం చేసేలా ఈ కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమంలో తాటిపాముల కుటుంబ సభ్యులు తిరుపతి, తిరుమల్, రమేష్, మనోహర్, సతీష్, రఘుపతి, లక్ష్మీనారాయణ, కన్నయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి ఆత్మీయంగా కలుసుకొని ఆనందంగా గడపాలని ఈ సందర్భంగా తీర్మానించుకున్నారు.

## ఊకే శిరీష కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

- ప్రభుత్వ ఉద్యోగం, 10 ఎకరాల భూమి డిమాండ్ చేసిన ఎంపీ గోడెం నగేష్.
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బీజేపీ నేతల స్పష్టీకరణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ సెప్టెంబర్ 6/ అక్షరం న్యూస్–:

హైదరాబాద్‌లో హత్యకు గురైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన గిరిజన యువతి ఊకే శిరీష కుటుంబాన్ని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ తదితర బీజేపీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ బాధిత కుటుంబానికి కేవలం రూ. 5 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సరికాదని ఎంపీ గోడెం నగేష్ మండిపడ్డారు. ఊకే శిరీష తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబానికి రూ. కోటి ఆర్థిక సహాయం మరియు 10 ఎకరాల భూమిని ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని ఆయన తేల్చిచెప్పారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన ప్రతి ఒక్కరికీ చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ సీతారాం నాయక్ డిమాండ్ చేశారు.ఈ దారుణానికి కారణమైన నిందితులతో పాటు, బాధ్యతారహితంగా వ్యవహరించిన ఆసుపత్రి యాజమాన్యంపై కూడా తగు చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్‌లకు ఫిర్యాదు చేశామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డా. విజయ చంద్ర రెడ్డి, బీజేపీ మహబూబాబాద్ మాజీ అధ్యక్షులు యాపా సీతయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా ధర్మ, పోడియం బాలరాజు, ములకలపల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ కార్యాలయం ప్రారంభం

- వేద పండితులు విజయరమణరావుకి ప్రముఖుల శుభాకాంక్షలు.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 06 / అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియామకమైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుకి ప్రభుత్వం తరుపున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో అధికారిక కార్యాలయం కేటాయించడం జరిగింది. ఆ కార్యాలయం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు వేద పండితులు మధ్య ఆదివారం రోజున మంత్రోత్సవాలతో ప్రారంభం చేయడం జరిగింది. ప్రభుత్వ విప్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ తానిపత్రి భాను ప్రసాద్ రావు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వారందరూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావుకి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు స్క్రీనింగ్ టెస్ట్





- జిల్లా వ్యాప్తంగా 1216 దరఖాస్తులు.. 1030 మంది అభ్యర్థులు స్క్రీనింగ్ టెస్ట్ కు హాజరు.
- కొత్తగూడెం సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 6 / అక్షరం న్యూస్–:

తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్, సబ్–ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఈ ఉచిత శిక్షణ కోసం 1216 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 1030 మంది స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరయ్యారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేశారు. పరీక్ష ప్రశాంతంగా, క్రమబద్ధంగా, పారదర్శకంగా జరిగేలా పోలీస్ అధికారులు పర్యవేక్షించారు.జిల్లాలోని ఐదు సబ్–డివిజన్ల పరిధిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగూడెం సబ్–డివిజన్‌లో సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, పాల్వంచ సబ్–డివిజన్‌లో అనుబోస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్, ఇల్లందు సబ్–డివిజన్‌లో గవర్నమెంట్ హై స్కూల్ (జె.బి.ఎస్.), మణుగూరు సబ్–డివిజన్‌లో శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్, భద్రాచలం సబ్–డివిజన్‌లో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్‌ను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, పరీక్షా ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులకు సూచనలు చేశారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన అర్హులైన అభ్యర్థులకు కానిస్టేబుల్, సబ్–ఇన్‌స్పెక్టర్ నియామక పరీక్షలకు అవసరమైన రాత పరీక్షతో పాటు శారీరక దారుఢ్య పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరిచే విధంగా సమగ్ర శిక్షణ, అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు.పోలీస్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో పాటు క్రమశిక్షణ, నిరంతర సాధన ఉంటే లక్ష్యాన్ని తప్పకుండా చేరుకోవచ్చని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిక్షణలో చురుకుగా పాల్గొని, నియామక పరీక్షల్లో ప్రతిభ కనబరిచి పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణలో సబ్–డివిజన్ పోలీస్ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొని పరీక్షా ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.





# గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం





- భద్రాచలంలో రూ 1.50 కోట్ల వ్యయంతో డార్మెంటరీ నిర్మాణాలకు భూమి పూజ : భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / సెప్టెంబర్ 6/ అక్షరం న్యూస్–:

వచ్చే ఏడాది 2027 జూన్ – జులై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు.గోదావరి పుష్కరాల కోసం భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గడిచిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంకు విచ్చేసి భక్తుల కొరకు ఈ డార్మెటరీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగాభద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతం వద్ద దేవాదాయ – ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ 1.50 కోట్ల వ్యయంతో "డార్మెంటరీ జి ప్లస్ వన్ భవన్ " నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు.గోదావరి పరివాహక ప్రాంతాలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భక్తులు హాజరవుతారని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారని తెలిపారు. భక్తులకు కనీస వసతులను కల్పించే ఉద్దేశం లో భాగంగా వారి వసతి కొరకు దేవాదాయ శాఖ తరపున ఈ డార్మెటరీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం ఈ పుష్కర పనులపై నిర్వహిస్తామని అధికారులు ఇది గమనించి పనిచేయాలని తెలిపారు. ఘాట్ నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ అధికారులు, త్రాగునీటి సరఫరా ను ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ అధికారులు, రోడ్డు పనులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్వహించి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రారంభించిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏడు జిల్లాలో గోదావరి పుష్కర పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈ.ఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత,వార్డు సభ్యులు రమణ,కారం దుర్గారావు,వాణి తదితరులు పాల్గొన్నారు.





## జమ్మికుంట మున్సిపాలిటీలో యువ నాయకుడి అక్రమ సెటిల్మెంట్లపై తీవ్ర ఆగ్రహం

- కుటుంబ నేపథ్యం అందరూ ప్రభుత్వ ఉద్యోగులే




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 06/ అక్షరం న్యూస్ :

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో నూతన యువ నాయకుడు అక్రమ సెటిల్మెంట్లు చేస్తున్నాడనే ఆరోపణలు మున్సిపల్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఎలాంటి రాజకీయ అనుభవం లేని ఆ యువ నాయకుడు ప్రతి వార్డులోనూ వివాదాల పరిష్కారం పేరుతో సెటిల్మెంట్లు చేస్తూ తన హవా కొనసాగిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన ఈ యువ నాయకుడు భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, వ్యాపార లావాదేవీల వంటి అంశాల్లో జోక్యం చేసుకుని ఇరువర్గాల మధ్య రాజీ కుదురుస్తున్నట్లు నటిస్తూ లబ్ధి పొందుతున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. వార్డుల వారీగా తిరుగుతూ స్థానికంగా పలుకుబడి పెంచుకునే ప్రయత్నం చేస్తున్నాడని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.తమ వార్డుల పరిధిలో జరిగే విషయాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి బయటి వ్యక్తి జోక్యం చేసుకోవడం సరికాదని స్థానిక కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎన్నికైన కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారని, అలాంటప్పుడు అనుభవం లేని వ్యక్తి మధ్యవర్తిత్వం వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.ఈ సెటిల్మెంట్ల వ్యవహారం వల్ల సదరు యువ నాయకుడిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడనే అభిప్రాయం స్థానికుల్లో బలంగా నెలకొంది. మున్సిపాలిటీలో నిజాయితీగా పనిచేసే నాయకుల ప్రతిష్ఠకు కూడా ఇది భంగం కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ అంశంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, కౌన్సిలర్లు కోరుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్నత స్థాయి అధికారులుగా కొనసాగుతున్న యువ నాయకుడి కుటుంబ సభ్యుల అక్రమలపై వివరాలను పూర్తిస్థాయిలో అక్షరం న్యూస్ పత్రిక రాబోయే సంచికలో

## ఏటా ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవడం కాదు.. తరువాత కూడా శ్రద్ధ వహించాలి..



ఏటా ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవడం ఆరోగ్యంపై శ్రద్ధ చూపించే ముఖ్యమైన అలవాటుగా మారింది. రక్త పరీక్షలు, బీపీ కొలతలు, అవసరమైతే స్కాన్లు చేయించుకుని రిపోర్టులు పరిశీలిస్తుంటారు. అయితే పరీక్షల్లో ఏదైనా విలువ సాధారణ స్థాయికి కాస్త ఎక్కువగా లేదా తక్కువగా వచ్చినప్పుడు ఆ తర్వాత ఏం చేయాలి? కేవలం రిపోర్టును చూసి వదిలేయాలా, లేక భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలను ముందుగానే అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాలా? ప్రస్తుతం పెరుగుతున్న జీవనశైలి సంబంధిత, దీర్ఘకాలిక వ్యాధుల నేపథ్యంలో ఈ ప్రశ్నకు ప్రాధాన్యం పెరుగుతోంది. హెల్త్ చెకప్ ఒక వ్యక్తి ఆరోగ్యం ఆ సమయంలో ఎలా ఉందో తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది. అయితే దాని అసలు ప్రయోజనం పరీక్షల ఫలితాలతో ముగియదు. ఏదైనా ఆరోగ్య ప్రమాదాన్ని తొలిదశలో గుర్తించడం, దాని అర్థాన్ని అర్థం చేసుకోవడం, అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా చిన్న సమస్య పెద్ద అనారోగ్యంగా మారకుండా నియంత్రించే అవకాశం ఉంటుంది. అందుకే నివారణ ఆరోగ్య సంరక్షణ కేవలం వ్యాధిని గుర్తించడానికే పరిమితం కాకుండా, వ్యాధి వచ్చే అవకాశాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకునే దిశగా మారాల్సిన అవసరం ఉంది.

### నిర్ధారణకు ముందే నివారణ చర్యలు..

వ్యాధి నిర్ధారణకు ముందే నివారణ చర్యలు ప్రారంభం కావాలి. ఆరోగ్యంలో వస్తున్న మార్పులను గుర్తించడం, లక్షణాలు కనిపించినప్పుడు వైద్య సలహా తీసుకోవడం, సమస్యలు నిరంతరంగా లేదా తీవ్రంగా మారకముందే వాటిపై దృష్టి పెట్టడం ఇందులో భాగం. హెల్త్ చెకప్‌లు, స్క్రీనింగ్ కార్యక్రమాలు, మెరుగైన డయాగ్నస్టిక్ సదుపాయాలు శరీర పరిస్థితిపై స్పష్టమైన అవగాహన కల్పించి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు సహాయపడతాయి. అయితే పరీక్షలో ఏదైనా మార్పు కనిపించిన తర్వాత దానిపై సరైన సమయంలో చర్య తీసుకోవడం మరింత కీలకం. దేశంలో చాలా కాలంగా ప్రివెంటివ్ హెల్త్‌కేర్ అంటే ఏడాదికోసారి హెల్త్ చెకప్ చేయించుకోవడంగానే భావిస్తున్నారు. రక్త పరీక్షలు, స్కాన్లు, ఇతర వైద్య పరీక్షలు చేయించుకున్నప్పటికీ వాటి విలువ వైద్యులు రిపోర్టులను పరిశీలించి, ఏ అంశంపై శ్రద్ధ పెట్టాలో సూచించినప్పుడు మాత్రమే పూర్తవుతుంది. రక్తంలో చక్కెర స్థాయి కొద్దిగా పెరగడం, బీపీ క్రమంగా పెరుగుతుండటం, కొలెస్ట్రాల్ స్థాయిల్లో మార్పులు రావడం లేదా బరువు పెరగడం వంటివి ఒక్కొక్కటిగా చూస్తే పెద్ద సమస్యలా కనిపించవు. కానీ ఇవన్నీ కలిసి చూస్తే ఆరోగ్య పరిస్థితి క్రమంగా మారుతున్నదానికి సంకేతాలుగా ఉంటాయి. వీటిని సరైన సమయంలో గుర్తించి నియంత్రిస్తే భవిష్యత్తులో వచ్చే సమస్యల దిశను మార్చే అవకాశం ఉంటుంది.

### హెల్త్ చెకప్ ప్రారంభం మాత్రమే..

హెల్త్ చెకప్‌ను ఆరోగ్య సంరక్షణలో ముగింపు దశగా కాకుండా ప్రారంభ దశగా చూడాలి. స్క్రీనింగ్ ద్వారా మరిన్ని పరీక్షలు అవసరమా అనే విషయం తెలుస్తుంది. ఏదైనా అసాధారణ ఫలితం కనిపిస్తే దాని వెనుక ఉన్న కారణాన్ని తెలుసుకోవడానికి డయాగ్నస్టిక్ పరీక్షలు అవసరం అవుతాయి. అయితే ముందస్తు జోక్యం అంటే ఆ ఫలితం ఆధారంగా సరైన సమయంలో చర్య తీసుకోవడం. వ్యాధి తీవ్రం కాకముందే దాని పురోగతిని అడ్డుకోవడం, సమస్యలు తగ్గించడం లేదా వ్యాధి పయనాన్ని మార్చడం దీని లక్ష్యం. ఉదాహరణకు ఒక వ్యక్తికి మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని గుర్తిస్తే, ఆ విషయం తెలుసుకోవడం మాత్రమే సరిపోదు.

# పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలి

- పద్మశాలి కమ్యూనిటీ నీ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.
- పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 06 / అక్షరం న్యూస్ –:

పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు యాదగిరి, ప్రధాన కార్యదర్శి బోట్ల సాగర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ఆదేశాల మేరకు ఆదివారం పెద్దపల్లి పట్టణ పద్మశాలి సంఘం కమ్యూనిటీ స్థలంలో సమావేశమూ ఏర్పాటు చేయగా జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక సత్తయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిప్ప భాస్కర్, స్వతంత్ర కుమార్, వడ్డేపల్లి నరేందర్ సమక్షంలో పెద్దపల్లి పట్టణ యువజన కమిటీ సమావేశం నిర్వహించి పెద్దపల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో యువత అందరూ కలిసి ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దపల్లి పట్టణ యువజన సంఘం అధ్యక్షుడిగా పులి రాజు, ప్రధాన కార్యదర్శిగా మోర హరేందర్, ఉపాధ్యక్షులుగా ఆల్లె శివకుమార్, గుండేటి గణేష్, చిప్ప నరసయ్య, మెరుగు నరేష్ , బంక రాజేష్, కోశాధికారిగా గుండేటి అరుణ్, కార్యదర్శిగా గాదాసు మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వేముల సందీప్, అడిచర్ల ఆంజనేయులు, మిట్టపల్లి అభిషేక్, కార్య వర్గ సభ్యులనులను యువత అందరు కలిసి ఏకాథాటిపై ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం మూడేళ్లు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి కమ్యూనిటీని పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి పద్మశాలి కమ్యూనిటీ కి ఇంతవరకు స్థలాన్ని కేటాయించలేదని పేర్కొన్నారు. ఎన్నికలలో హామీలు ఇచ్చి అనంతరం హామీలను తుంగలో తొక్కడవే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు గడిచిన నియోజకవర్గంలో పద్మశాలి కమ్యూనిటీకి చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీల అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడే నాయకులకు మద్దతు తెలుపుతామన్నారు. ప్రభుత్వం 52 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి వ్యక్తికి ఏలాంటి నిబంధనలు లేకుండా చేనేత పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్నుకోబడిన నూతన కమిటీని యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం, యువజన సంఘం, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు

- బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఫీజు బకాయిలు తక్షణమే చెల్లించాలి.
- ఫీజులు చెల్లించకుంటే 'చలో కలెక్టరేట్, చలో ప్రజాభవన్'




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 06 / అక్షరం న్యూస్ –:

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించి,నిరుపేద దళిత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, సుద్దల మాజీ ఎంపీటీసీ సంకనపల్లి లక్ష్మయ్య,ఆదిజంబవ అరుంధతీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దివంగత మంత్రి చెన్నారెడ్డి హయాంలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఎంతోమంది దళిత విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యనభ్యసించి ఐఏఎస్,ఐపీఎస్, ఇంజనీర్లుగా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తుచేశారు.ఈ పథకం కింద డే స్కాలర్ విద్యార్థులకు ఏటా రూ,28 వేలు,5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు విద్య,హాస్టల్ సదుపాయాలతో కలిపి రూ.48 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఎ ా ల న ల ో న ా సంవత్సరాలుగా ఫీజు బ క ా ం ు ు ల ు చెల్లించకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు దళిత పిల్లలకు పుస్తకాలు, డ్రెస్సులు,బోధనా మెటీరియల్ ఇవ్వడం లేదని,కొన్నిచోట్ల తరగతుల నుండి బయటకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తీవ్ర మనస్తాపానికి గురైన ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఇకపై తమ వల్ల కాదంటూ విద్యార్థులను పంపవద్దని జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించే దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు.బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించామని చెప్పున్న ప్రభుత్వం,ఎస్సీ సంక్షేమ శాఖకు చెందిన నిధుల నుండి బెస్ట్ అవైలబుల్ పథకానికి తక్షణమే బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అసెంబ్లీ వేదికగా లేదా ప్రత్యేక బడ్జెట్ ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రాబోయే 15 రోజుల్లోగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం,ఆదిజంబవ,అరుంధతీ సంఘాలు, దళిత ఐక్య వేదికల ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.మొదటి విడతగా చలో కలెక్టరేట్ ఆ తర్వాత చలో ధర్మపురి అనంతరం చలో ప్రజాభవన్ కాంగ్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా యువ నాయకుడు వొడితల ప్రణవ్ కృషి

- నియోజకవర్గం లోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తున్న యువ నాయకుడు ప్రణవ్





కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 06/ అక్షరం న్యూస్:

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, యువ నాయకులు వొడితల ప్రణవ్ కృషి చేస్తున్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.ప్రణవ్ నియోజకవర్గంలో ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ అందేలా చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను స్వయంగా ఆయనే లబ్ధిదారులకు అందజేస్తున్నారు.ముఖ్యంగా మహిళల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ అందేలా చూడడంలో ప్రణవ్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో నియోజకవర్గంలోని మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారు. అలాగే ఐ ద ం వ ం ద ల రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం, ఉచిత కరెంటు లాంటి పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భారాన్ని తగ్గించింది.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరేందుకు మహిళలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత అందించడం వంటి చర్యలపై ప్రణవ్ అవగాహన కల్పిస్తున్నారు. మహిళా సాధికారతే తమ ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలో ఒక్క మహిళ కూడా పథకాలకు దూరం కాకూడదని ఆయన అంటున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ప్రణవ్ అర్హులు ఎవరూ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని ఆయన చెబుతున్నారు.యువ నాయకుడిగా ప్రణవ్ నియోజకవర్గంలో చురుకుగా పనిచేస్తున్నారని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం లో ఎమ్మెల్యే గా గెలుపొందిన కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు తప్ప ప్రజల శ్రేయస్సును ఏనాడు కోరుకోలేదని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్న ప్రణవ్ కే నియోజకవర్గ ప్రజలు జై కొడుతున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడబోతుందని పలువురు మేధావులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కంటిని కాపాడుకోండి



మధుమేహం అనగానే చాలామందికి రక్తంలో చకెర స్థాయులు, ఆహార నియమాలు, గుండె లేదా కిడ్నీ సమస్యలే గుర్తొస్తాయి. కానీ, ఈ మహమ్మారి కంటి చూపును కూడా గుల్ల చేస్తుందనే విషయాన్ని చాలామంది గుర్తించరు. డయాబెటిస్ వల్ల కంటి లోపల తీవ్రమైన నష్టం జరుగుతుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ ఎక్స్‌పెరిమెంటల్ ఆప్తమాలజీ నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ దిగ్భ్రాంతికర నిజాలు వెల్లడయ్యాయి. కంటి చూపు బాగుంది కదా అని భావిస్తూ, దాదాపు 60 శాతానికి పైగా బాధితులు కంటి పరీక్షలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ పరిశోధన పేర్కొంది. డయాబెటిస్ వల్ల వచ్చే కంటి సమస్యలు ఎలాంటి నొప్పి లేదా చూపులో మార్పులు లేకుండానే ఏళ్ల తరబడి లోపల పెరిగిపోతుంటాయి. నగరాల్లోని ఐటీ ప్రొఫెషనల్స్, మధ్య వయసులు, యువతలో షుగర్ వ్యాధి వేగంగా విస్తరిస్తున్నది. సాధారణంగా మధుమేహ బాధితులు బ్లడ్, షుగర్ లెవెల్స్ తరచూ చెక్ చేయించుకుంటారు కానీ, కంటి పరీక్షల జోలికి వెళ్లరు. చూపు మసకబారడం, కళ్ల ముందు నల్లటి చుకలు రావడం లేదా చదవడంలో ఇబ్బంది తలెత్తే వరకు కంటి వైద్యుడిని సంప్రదించరు. ఇలాంటి లక్షణాలు బయటపడే సమయానికే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.


రక్తంలో చకెర స్థాయులు దీర్ఘకాలంపాటు నియంత్రణలో లేనప్పుడు, అవి కంటి లోపల ఉండే సూక్ష్మ రక్తనాళాలను దెబ్బతీస్తాయి. మనం స్పష్టంగా చూడటానికి కారణమైన రెటీనా సక్రమంగా పనిచేయాలంటే ఈ రక్తనాళాలే ఆధారం. షుగర్ తీవ్రత వల్ల ఈ నాళాలు బలహీనపడటం, వాపు రావడం లేదా రక్తం కారడం జరుగుతుంది. ప్రారంభ దశలో దీనివల్ల ఎలాంటి స్పష్టమైన హెచ్చరికలు ఉండవు. లోపల నష్టం జరుగుతున్నా సరే, బాధితుడు ఎప్పటిలాగే చదవడం, డ్రైవింగ్ చేయడం వంటి పనులు చేసుకోగలడు. మధుమేహం వల్ల కంటి శుక్లాలు, గ్లకోమాతో పాటు రెటీనా మధ్య భాగంలో వాపు వచ్చే ప్రమాదం ఉంది. దీనిని డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా అని పిలుస్తారు. ఈ సమస్యలు ముదిరితే చిన్న అక్షరాలు చదవడం, ఫోన్ వాడటం, మనుషుల ముఖాలను గుర్తుపట్టడం, రాత్రి పూట డ్రైవింగ్ చేయడం కష్టంగా మారుతుంది. అందుకే చూపు మసకబారే వరకు వేచి చూడకుండా ముందే జాగ్రత్త పడాలి. కంటి చూపు బాగున్నంత మాత్రాన కళ్లు ఆరోగ్యంగా ఉన్నాయని అనుకోవడం పెద్ద పొరపాటు. చూపు స్పష్టంగా ఉన్నవారిలో కూడా డయాబెటిక్ రెటినోపతి అంతర్గతంగా ఉండే అవకాశం ఉంది. క్రమం తప్పకుండా రెటీనా పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటి లోపలి మార్పులను ముందే పసిగట్టవచ్చు. సరైన సమయంలో చికిత్స ప్రారంభించి, షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకుంటే చూపు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చు. డయాబెటిస్ నిర్వహణ అంటే కేవలం బ్లడ్ టెస్టులు, ఇన్సులిన్, మాత్రలకే పరిమితం కాకూడదు. మూడు నెలలకొకసారి చేయించుకునే హెచ్‌బీఏ1సీ పరీక్ష ఎంత ముఖ్యమో, రెటీనా పరీక్ష కూడా అంతే ప్రధానం అని గ్రహించాలి. షుగర్ ఉన్నవారు ఏటా కనీసం ఒకసారైనా పూర్తి కంటి పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి. ఇంట్లోని వృద్ధులను ముందస్తు పరీక్షలకు తీసుకెళ్లడంలో కుటుంబ సభ్యులు చొరవ చూపాలి. ఏటా చేయించుకునే ఒకే ఒక సాధారణ కంటి పరీక్ష.. జీవితాంతం వెలుగును కాపాడుతుందనే సత్యాన్ని గ్రహించాలి.

## అతివా.. జాగ్రత్త!



యువతులను టైప్-2 డయాబెటిస్ వెంటాడుతున్నది. గతంతో పోలిస్తే.. చక్కెర వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. 'డయాబెటిస్ యూకే' ప్రచురించిన తాజా అధ్యయనం, ఈ విషయాన్ని బయటపెట్టింది. 2017 -- 2024 మధ్య కాలంలో, 40 ఏళ్లలోపు మహిళల్లో టైప్-2 డయాబెటిస్ నిర్ధారణ అయిన వారి సంఖ్య 47 శాతం పెరిగిందని ఈ అధ్యయనం వెల్లడించింది. ఇక 40-79 ఏళ్ల మధ్య వయసు గల మహిళల్లో 22 శాతం, 40 ఏళ్లలోపు పురుషులలో 34 శాతం పెరిగినట్లు తేల్చింది. గత కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా టైప్-2 మధుమేహం కేసులలో తీవ్రమైన పెరుగుదల నమోదవుతున్నదని నిపుణులు చెబుతున్నారు. అయితే, వృద్ధులతో పోలిస్తే టైప్-2 మధుమేహం ఆడవాళ్లలో చాలా వేగంగా పెరుగుతున్నదని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గర్భధారణ సమయంలో వచ్చే 'గెస్టేషనల్ డయాబెటిస్' ఇందుకు ప్రధాన కారణమని చెబుతున్నారు. గర్భిణుల్లో సాధారణంగా కనిపించే డయాబెటిస్.. ప్రసవానంతరం తగ్గిపోతుంది. కానీ, గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చినవారిలో 11 శాతం మందికి ఐదేళ్లలోపే ప్రీడయాబెటిస్ వచ్చేస్తున్నదట. పదేళ్లలోపు 15 శాతం మందిని పూర్తిస్థాయి టైప్-2 మధుమేహం చుట్టుముడుతున్నదట. అంతేకాకుండా.. గెస్టేషనల్ డయాబెటిస్‌కు గురైన మహిళల్లో 57 శాతం మంది మాత్రమే వార్షిక హెచ్‌బీఏ1సీ పరీక్షలు చేయించుకుంటున్నారట. ఇలా వైద్య పరీక్షలకు దూరంగా ఉండటం కూడా ప్రమాదాన్ని పెంచుతున్నదని అధ్యయనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక సర్వేలో పాల్గొన్న మహిళల్లో 33 శాతం కన్నా ఎక్కువ మంది.. ప్రసవం తర్వాత ఆరోగ్య సంరక్షణ సేవలకు దూరమైనట్లు చెప్పుకొచ్చారు. టైప్-2 మధుమేహం కేవలం వృద్ధులకు మాత్రమే వస్తుందని భావించేవారు. కానీ, ఇప్పుడు 40 ఏళ్లలోపు వారిలోనే ఎక్కువగా కనిపిస్తున్నది. అంతేకాకుండా యువతలో టైప్-2 మధుమేహం మరింత తీవ్రంగా మారి.. గుండెపోటు, పక్షవాతం లాంటి ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే, గెస్టేషనల్ డయాబెటిస్‌ను ఒక మేల్కొలుపుగా భావించాలనీ, ప్రసవానంతర సంరక్షణలోని లోపాలను సరిదిద్దుకోవాలని సూచిస్తున్నారు. తద్వారా టైప్-2 డయాబెటిస్ రాకముందే.. దానిని నివారించడానికి అవసరమైన పరీక్షలు, జీవనశైలిని అలవాటు చేసుకోవాలని అంటున్నారు.

# ఎనర్జీ డ్రింక్స్‌ను రోజూ తాగుతున్నారా.. అయితే సమస్యలను కొని తెచ్చుకున్నట్లే..



ఎనర్జీ డ్రింక్స్ గత రెండు దశాబ్దాలుగా యువతలో విపరీతమైన ఆదరణ పొందాయి. ఇవి కేవలం పానీయాలుగా కాకుండా ఉత్సాహం, వేగం, సాహసానికి ప్రతీకగా ప్రచారం చేయబడటంతో విద్యార్థులు, యువ ఉద్యోగుల్లో వీటి వినియోగం పెరిగింది. పరీక్షల కోసం రాత్రిళ్లు మేల్కొని చదివే విద్యార్థులు, ఎక్కువసేపు పని చేసే ఉద్యోగులు తక్షణ శక్తి కోసం వీటిని ఆశ్రయించడం సాధారణమైంది. అయితే తరచూ ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ఆరోగ్యంపై, ముఖ్యంగా మూత్రపిండాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అప్పుడప్పుడు ఒకటి లేదా రెండు ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం సాధారణంగా పెద్ద సమస్య కాదని నిపుణులు చెబుతున్నారు. కానీ వాటిని రోజువారీ అలవాటుగా మార్చుకోవడం వల్ల ఆరోగ్యపరమైన ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

### కెఫిన్‌తో రక్తపోటు ముప్పు..

ఎనర్జీ డ్రింక్స్ తాగిన తర్వాత కలిగే ఉత్సాహానికి ప్రధాన కారణం వాటిలో ఉండే అధిక మోతాదు కెఫిన్, ఇతర ఉత్తేజక పదార్థాలు. టౌరిన్, గ్వారానా వంటి పదార్థాలు కూడా వీటిలో సాధారణంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని తాత్కాలికంగా చురుకుగా మార్చినా, అధిక మోతాదులో తీసుకుంటే రక్తపోటును పెంచి మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. దీర్ఘకాలంగా అధిక పరిమాణంలో ఎనర్జీ డ్రింక్స్ తీసుకునేవారిలో మూత్రపిండాల వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మధుమేహం లేదా రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు ఇప్పటికే ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. ఎనర్జీ డ్రింక్స్ వల్ల కలిగే మరో ప్రధాన సమస్య డీహైడ్రేషన్. వీటిలోని ఉత్తేజక పదార్థాలు శరీరంలో నీటి సమతుల్యతను ప్రభావితం చేయడంతోపాటు మూత్రపిండాలకు వెళ్లే రక్తప్రసరణను తగ్గించే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితులు కలిసి మూత్రపిండాల పనితీరును దెబ్బతీస్తాయి.

### అధిక చక్కెరతో కిడ్నీలపై భారం..

చాలా ఎనర్జీ డ్రింక్స్‌లో చక్కెర కూడా అధిక మోతాదులో ఉంటుంది. ఒకే క్యాన్‌లో 40 గ్రాముల కంటే ఎక్కువ చక్కెర ఉండే సందర్భాలు కూడా ఉన్నాయి. అధిక చక్కెర తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ ఒక్కసారిగా పెరిగి తర్వాత వేగంగా పడిపోవడం జరుగుతుంది. ఇది శరీరానికి అదనపు ఒత్తిడిని కలిగించడంతోపాటు డీహైడ్రేషన్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అధిక చక్కెర వినియోగం యూరిక్ యాసిడ్ స్థాయిలను కూడా పెంచే అవకాశం ఉంటుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి అనుకూలం కాదు. ఆరోగ్యంగా ఉన్న యువకులు కూడా తక్కువ సమయంలో అధిక పరిమాణంలో ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం వల్ల అకస్మాత్తుగా మూత్రపిండాల గాయం (అక్యూట్ కిడ్నీ ఇంజరీ) బారిన పడిన సంఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి.

### దీర్ఘకాలంలో ప్రమాదమే..

ఎనర్జీ డ్రింక్స్ తక్షణ శక్తిని అందిస్తున్నట్లు అనిపించినప్పటికీ, వాటి ప్రభావం తాత్కాలికమే. అధిక వినియోగం వల్ల గుండె వేగం పెరగడం, రక్తపోటు అధికమవడం, నిద్ర సమస్యలు, ఆందోళన వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. ఆరోగ్య నిపుణుల సూచన ప్రకారం శక్తి కోసం ఎనర్జీ డ్రింక్స్‌పై ఆధారపడటానికి బదులుగా సరిపడా నిద్ర, సమతుల ఆహారం, తగినంత నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం మంచిది. ఆకర్షణీయమైన ప్రకటనలకు ప్రభావితమై ఎనర్జీ డ్రింక్స్‌ను రోజువారీ జీవితంలో భాగంగా మార్చుకోవడం కంటే, పరిమితంగా మాత్రమే తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# టీకాతో రక్ష.. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ సరైన పరిష్కారం



మహిళలను వెంటాడుతున్న క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) ఒకటి. మహిళా ప్రపంచాన్ని పీడిస్తున్న క్యాన్సర్లలో ఇది నాలుగోది. ఈ వ్యాధిని తొలి దశలోనే గుర్తించి, సరైన చికిత్సతో నివారించవచ్చు. ఈ రెండిటిలో ఏది ఆలస్యమైనా ప్రాణాంతకంగా పరిణమించవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ ముప్పుని టీకాతో ముందే తప్పించుకునేందుకు సిద్ధం కావొచ్చని సలహా ఇస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ ఎలా వస్తుంది? ఈ వ్యాధి రాకుండా చేసేందుకు అందుబాటులో ఉన్న టీకాల గురించి నేటి ఊపిరిలో తెలుసుకుందాం. శరీర భాగాల్లో కణాలు అసాధారణంగా పెరిగిపోతూ ఇతర భాగాలకు వ్యాపించడాన్ని వైద్య పరిభాషలో 'క్యాన్సర్' అంటారు. గర్భాశయ ముఖద్వారంలో కణాలు అసాధారణంగా పెరగడాన్ని 'సర్వైకల్ క్యాన్సర్'గా పరిగణిస్తారు. గర్భాశయ ముఖద్వారం నుంచి క్యాన్సర్ కణాలు ఇతర భాగాలకూ వ్యాపిస్తాయి. మొదట్లో వ్యాధి లక్షణాలు స్వల్పంగానే ఉంటాయి. కొన్నిసార్లు ఆ కొద్దిపాటి లక్షణాలు కూడా బయటపడకపోవచ్చు. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్, మూత్రంలో దుర్వాసన తదితర అస్పష్టమైన లక్షణాలను గమనించవచ్చు. అదనంగా వెన్నునొప్పి ఉంటుంది. కలయికకు ముందు లేదా తర్వాత రక్తస్రావం ఉంటుంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనేది హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఇన్ఫెక్షన్ కారణంగా వస్తుంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు 90 శాతం 'హెచ్‌పీవీ-16, హెచ్‌పీవీ-18' వేరియెంట్ వైరస్ ఇన్‌ఫెక్షన్లే కారణం. హెచ్‌పీవీ ఇన్ఫెక్షన్ బారినపడ్డ మహిళలలో సహజంగా ఉండే వ్యాధి నిరోధకత కారణంగా కొన్నిసార్లు క్యాన్సర్ లక్షణాలు వాటంతట అవే తగ్గుతాయి.

### ప్రధాన కారణాలు

పలువురితో లైంగిక సంబంధాలు కలిగి ఉండడం ధూమపాన వ్యసనం. బలహీనమైన రోగ నిరోధక వ్యవస్థ గర్భ నిరోధక మాత్రలు విచ్చలవిడిగా వాడటం. యుక్త వయసుకు రాకముందే లైంగిక సంబంధాలు కలిగి ఉండటం

### సర్వైకల్ స్క్రీనింగ్

గర్భాశయాన్ని స్క్రీనింగ్ చేయడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్ ఉన్నదీ లేనిదీ గుర్తించవచ్చు. ఒకవేళ వ్యాధి ఉంటే ఎంతమేరకు విస్తరించిందో కూడా నిర్ధారించవచ్చు. క్యాన్సర్‌కు ముందస్తు దశ ఎక్కువ కాలంపాటు ఉంటే... సర్వైకల్ క్యాన్సర్ వల్ల తీవ్ర అనారోగ్యం పాలవుతారు. చివరికి మరణం సంభవిస్తుంది. తొలి దశలోనే వ్యాధిని గుర్తిస్తే.. పరిస్థితి విషమించకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చు.

### నిర్ధారణ - చికిత్స

సర్వైకల్ క్యాన్సర్‌ను 'పాప్ స్మియర్' పరీక్ష చేసి గుర్తిస్తారు. దీని కోసం గర్భాశయం నుంచి కణజాలాన్ని సేకరిస్తారు. ఈ పరీక్షలో పొరపాట్లకు ఆస్కారముంది. కొన్నిసార్లు తప్పుగా 'పాజిటివ్' రిజల్ట్ ఇస్తుంది. కాబట్టి బయాప్సీ పరీక్ష ద్వారా కచ్చితమైన నిర్ధారణ చేయవచ్చు. ఈ రెండు పరీక్షలే కాకుండా ఎసిటిక్ ఆమ్లం, ల్యూగోల్స్ అయోడిన్ తదితర చవకైన పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ ఏ మేరకు విస్తరించిందో తెలుసుకోవడానికి మాత్రం హిస్టోపాథలాజికల్ పరీక్ష చేస్తారు. సర్వైకల్ క్యాన్సర్ తొలి దశలో ఉన్నప్పుడు సర్జరీతో నయం చేయవచ్చు. కీమోథెరపీ, రేడియో థెరపీ కూడా అవసరమవుతాయి. తొలి దశలో గుర్తించి, చికిత్స చేస్తే వ్యాధి నివారణ సులువు. చికిత్సకు ఖర్చు కూడా తక్కువే అవుతుంది. వ్యాధి ముదిరేకొద్దీ చికిత్సా కాలం కూడా పెరుగుతుంది. దీర్ఘకాలిక చికిత్స వల్ల వైద్యానికి ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది.

### వ్యాక్సినే రక్ష

సర్వైకల్ క్యాన్సర్‌ని 2050 నాటికి నిర్మూలించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఒక వ్యూహం రూపొందించింది. 15 ఏండ్ల వయసు కలిగిన బాలికల్లో 90 శాతం మందికి వ్యాక్సిన్లు వేయడం, 35 ఏండ్ల వయసు దాటిన మహిళల్లో 70 శాతం మందికి సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం ద్వారా సర్వైకల్ ముప్పుని అధిగమించాలని కార్యాచరణ ప్రకటించింది. సర్వైకల్ క్యాన్సర్‌కు కారణమయ్యే ఇన్‌ఫెక్షన్లలో ప్రధానమైన రెండు హెచ్‌పీవీ వేరియెంట్లకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ వ్యాక్సిన్ల వల్ల 90 శాతం రక్షణ లభిస్తుంది. మిగతా పదిశాతం రక్షణ కోసం సురక్షిత లైంగిక విధానాలను పాటించాలి. తరచూ స్క్రీనింగ్ చేయించుకోవాలి. సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఖరీదైనది కావడం కూడా ఒక సమస్యగా గుర్తించి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాతో కలిసి 'సర్వివాక్' పేరుతో దేశీయ టీకాను అభివృద్ధి చేసింది. తొమ్మిది నుంచి పదిహేనేండ్ల బాలికలకు ఈ టీకా ఇస్తే హ్యూమన్ పాపిల్లోమా వైరస్‌కు 1000 రెట్ల యాంటి బాడీస్ ఉత్పత్తి అవుతాయి. ఆ వైరస్‌ల బారినపడినప్పుడు వ్యాధి నిరోధక వ్యవస్థ గరిష్ఠ ప్రభావం చూపుతుంది. అందువల్ల హెచ్‌పీవీ ఇన్‌ఫెక్షన్ బారినపడరు. కాబట్టి సర్వైకల్ క్యాన్సర్ ప్రమాదం తప్పుతుంది. సురక్షిత శృంగారానికి పరిమితమై, విశృంఖల లైంగిక సంబంధాలకు దూరంగా ఉంటే హ్యూమన్ పాపిలోమా వైరస్ బారినపడరు. సర్వైకల్ క్యాన్సర్ ముప్పు ఉండదు. క్యాన్సర్ బాధిత మహిళల మరణాల్లో సర్వైకల్ క్యాన్సర్‌ది నాలుగో స్థానం. మన దేశంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వేగంగా విస్తరిస్తున్నది. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక మహిళ ఈ క్యాన్సర్‌తో మరణిస్తున్నది. 'గ్లోబోకాన్-2020' నివేదిక ప్రకారం.. భారత దేశంలో క్యాన్సర్ మృతుల్లో 18.3 శాతం మంది సర్వైకల్ క్యాన్సరే కారణం. క్యాన్సర్ బాధిత మహిళల్లో 6.29 శాతం మంది సర్వైకల్ క్యాన్సర్ పీడితులున్నారు. ప్రతి లక్ష మందిలో 18 మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారు. అన్ని వయసులలోనూ పరిగణనలోకి తీసుకుంటే లక్ష మందిలో 422.82 మంది సర్వైకల్ క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. అయితే, 60 శాతం మందిలో సర్వైకల్ క్యాన్సర్లని చివరి దశలో గుర్తిస్తున్నారు.



# అల్లరి నరేష్ కొత్త సినిమా ఎలా ఉందంటే!




అల్లరి నరేశ్ మళ్లీ కామెడీ జానర్లో చేసిన ప్రయత్నం 'రంభ ఊర్వశి మేనక'. ఆ మధ్య సీరియస్ కథలతో ముందుకెళ్లిన అల్లరి నరేశ్ తన పాత జానర్‌లోకి వచ్చి ఈ సినిమా చేయడంతో ఈ సినిమాపై ఆడియన్స్‌లో అంచనాలు ఏర్పడ్డాయి. పైగా హాస్య మూవీస్ వంటి సంస్థ నిర్మించిన సినిమా కావడం. దానికితోడు ప్రతిష్టాత్మక అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ఈ చిత్రాన్ని విడుదల చేయడంతో 'రంభ ఊర్వశి మేనక' చిత్రంపై ఆడియన్స్‌లో ఆసక్తి ఏర్పడింది. మరి ఈ ఫాంటసీ కామెడీ ఎంటర్‌టైనర్ అందరి అంచనాలనూ అందుకున్నదా? అల్లరి నరేశ్ మళ్లీ కామెడీతో విజయం సాధించాడా? అనేది తెలుసుకోవాలంటే ముందు కథలోకి వెళ్లాలి..

### కథ

మంతెన సూర్యనారాయణ అలియాస్ సూరి(అల్లరి నరేశ్), అతని కుటుంబం 'రంభ ఊర్వశి మేనక' పేరుతో ఓ డ్రామా కంపెనీ నడుపుతూ జీవనాన్ని సాగిస్తుంటారు. వారి దగ్గర ఓ మ్యాజిక్ బుక్ ఉంటుంది. ఆ బుక్‌పై సరిగ్గా ముగ్గు గీస్తే స్వర్గం నుంచి రంభ ఊర్వశి మేనక దిగొచ్చి కోర్కెలు తీరుస్తారని ఓ నమ్మకం. ఆ బుక్ వల్ల సూరి కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకుపోతుంది. సినిమా హీరో కావాలనేది సూరి కల. కానీ అందుకు తగ్గ ప్రయత్నాలేవీ చేయడు. ఆ బుక్ పేరు చెప్పి అప్పులు చేస్తుంటాడు. చివరకు ఈ బుక్ కారణంగా ఆ కుటుంబానికి పుట్టెడు అప్పులే మిగులుతాయి. ఈ బాధలోనే అతని తల్లి మంచం పడుతుంది. ఆమెను బతికించుకోవాల ంటే లక్షలతో పని. దాంతో సూరి ఏం చేయాలో అర్థంకాక ఉక్కిరిబిక్కిరి అవుతాడు. ఆ దిక్కుతోచని స్థితిలోనే ఆ మ్యాజిక్ బుక్‌ని తీసి, దానిపై ముగ్గు గీస్తాడు. అంతే.. బుక్ ఓపెన్ అవుతుంది. నిజంగా స్వర్గం నుంచి రంభ ఊర్వశి మేనక దిగొస్తారు. మరి ఆ దేవతామూర్తులు సూరి కోర్కెలన్నీ తీర్చారా? హీరో కావాలనే సూరి కోర్కె నెరవేరిందా? లేక కొత్త కష్టాలు వచ్చాయా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ

### విశ్లేషణ

రొటీన్ రొడ్డకొట్టుడు కామెడీ సినిమా ఇది. గతంలో ఇలాంటి ఫాంటసీ సినిమాలు చాలా వచ్చాయి. సినిమా ఆద్యంతం స్పూఫ్‌లు, ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో ట్రెండ్ అయిన అంశాలు.. వీటన్నింటినీ రంగరించి దర్శకుడు సీన్స్ రాసుకున్నాడు. కథ, కథనం, కామెడీ.. ఇవన్నీ పాత పద్ధతిలోనే ఉంటాయి తప్ప ఏక్కడా కొత్తదనం అనేదే ఈ సినిమాలో కనిపించదు. సిట్యువేషన్ కామెడీ అనేది ప్రేక్షకులపై బలమైన ప్రభావం చూపిస్తుంది కానీ, డైలాగ్ కామెడీ, క్రింజ్ కామెడీ ఆడియన్స్‌కి అంతగా అలరించదు. దర్శకుడు ఈ సినిమా విషయంలో డైలాగ్ కామెడీనే ఎక్కువ ఉపయోగించాడు. హాలీవుడ్ ఒడిస్సీ సినిమా. ఏపీ భోగాపురం ఎయిర్‌పోర్ట్, ఓజీ సినిమా, ఏపీ రాజధాని అమరావతి.. ఇలా ట్రెండ్‌లో ఉన్న ప్రతి అంశం డైలాగులుగా ఈ సినిమాలో వినిపిస్తుంటాయి. అయితే.. అల్లరి నరేశ్, వీకే నరేశ్, వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి.. ఇలా రాటుదేలిన నటులు ఉండటం వల్ల సినిమా కాస్త నిలబడిందని చెప్పాలి. వారి వల్ల సినిమాలో అక్కడక్కడా నవ్వులు పండాయి. ప్రథమార్థంతో పోలిస్తే ద్వితీయార్థం సినిమా ఫర్లేదనిపించింది. రంభ ఊర్వశి మేనకలతో అల్లరి నరేశ్ సీన్స్ ఆడియన్స్‌ని అలరిస్తాయి. పతాక సన్నివేశం బావుంది.తాజా సినిమాలు చూడండి

### నటీనటులు

అల్లరి నరేశ్ ఎప్పటిలాగే కామెడీని చక్కగా పండిచారు. ఇక వీకే నరేశ్ గురించి చెప్పేదేముంది. స్వతహాగా గొప్ప నటుడు. పాత్ర ఎంతవరకూ న్యాయం చేయాలో అంతవరకూ చేశారు. ఇక మిగతా నటీనటులంతా పరిధి మేర పాత్రల్ని రక్తికట్టించారు. రంభ ఊర్వశి మేనకల గ్లామర్ సినిమాకు అందాన్ని తెచ్చిపెట్టింది.

### సాంకేతికంగా

కథ పాతదే. కథనంలో కొత్తదనం లేదు. అయితే.. పాటలు, నేపథ్య సంగీతంతోపాటు కెమెరా పనితనం ఆకట్టుకుంటుంది. నందు సవిరిగాన మాటలు, ఆయన డైలాగుల్లో పంచ్‌లు అక్కడక్కడ బాగా పేలాయి. కథను దర్శకుడు బాగానే తీశాడు కానీ, వచ్చిన సమస్యల్లా కథ, కథనంలో కొత్తదనం లేదు. కామెడీ సినిమాలు ఇష్టపడే వాళ్లకు ఈ రంభ ఊర్వశి మేనక నచ్చొచ్చు.

# ధోనీ ఇలాకాలో అగార్కర్.. వైభవ్ కోసమే వచ్చాడా..!





భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×)సమీక్షా సమావేశానికి డుమ్మా కొట్టిన చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ (ూయిఙ-ూస్త్రుతీఝతీ) చెన్నైలో మీడియా కంటపడ్డాడు. రివ్యూ మీటింగ్‌కు హాజరు కానుందున 'అగార్కర్ పదవీకాలం ముగిసిందా?', 'అగార్కర్ ఎక్కడ?' అంటూ వదంతులు ప్రచారమవుతున్న వేళ.. ఎట్టకేలకు మూడు రోజులకు చెపాక్ స్టేడియంలో కెమెరాకు చిక్కాడు అగార్కర్. ఎంఎస్ ధోనీ (మీా ఐష్ట్రశీఅఱ) ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ సొంత మైదానంలో ఆదివారం దులీప్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించాడు చీఫ్ సెలెక్టర్. చీఫ్ సెలెక్టర్ పదవికి రోజులు దగ్గరపడుతున్న వేళ బీసీసీఐ రివ్యూ మీటింగ్‌కు అజిత్ అగార్కర్ హాజరవ్వకపోవడం పలు అనుమానాలకు తావిచ్చింది. వచ్చే వన్డే వరల్డ్‌కప్ వరకైనా అగార్కర్‌ను కొనసాగిస్తారా? అసలు అతడు ఎందుకు డుమ్మా కొట్టాడు?అని తలోరకంగా చర్చించుకున్నారు. సమీక్షా సమావేశం ముగిసిన మూడు రోజుల అనంతరం ఊహాగా నాలకు తెరదించుతూ చెపాక్ స్టేడియంలో కనిపించాడు అగార్కర్. చిదంబరం స్టేడియం స్టాండ్స్‌లో రిలాక్స్‌గా కూర్చొని.. ఆదివారం ఈస్ట్ జోన్, సౌత్ జోన్ మధ్య మొదలైన దులీప్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ చూశాడీ మాజీ క్రికెటర్. దాంతో.. యువకెరటం వైభవ్ సూర్యవంశీ ఆట చూసేందుకు వచ్చాడా? అని అభిమానులు అనుకుంటున్నారు.

### సెప్టెంబర్‌తో ఆఖరు

బీసీసీఐ సమీక్ష సమావేశం అనంతరం 'అగార్కర్ ఎందుకు పాల్గొనలేదు?' అని మీడియా సెక్రటరీ దేవజిత్ సైకియాను చుట్టిముట్టింది. దాంతో.. 'అగార్కర్ వేరే చోట ఉన్నారు. స్వల్ప వ్యవధిలోనే సమావేశాన్ని ఖరారు చేసినందున అతడు హాజరుకాలేదు. అజిత్ ఉన్న ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు కూడా లేనందున అతడు ఆన్‌లైన్‌లో కూడా మీటింగ్‌లో పాల్గొనలేదు. అతడిని కొనసాగించడం గురించి ఈరోజు చర్చించలేదు. సెలెక్షన్ కమిటీ గురించిన చర్చే రాలేదు. ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలో భారత జట్టు ప్రదర్శన గురించి, ఇటీవలే ముగిసిన శ్రీలంక టెస్టు సిరీస్ మీద మాత్రమే దృష్టి సారించాం. తదుపరి సిరీస్‌లు, ప్రపంచకప్ కోసం ఎలా సన్నద్ధమవ్వాలి? అనే విషయాల గురించే మాట్లాడుకున్నాం' అని సైకియా పేర్కొన్నాడు. 2023, జులై 4వ తేదీన చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అగార్కర్ పదవీ కాలం ఈ సెప్టెంబర్‌లోనే ముగియనుంది. దాంతో.. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ వరకు అతడిని కొనసాగిస్తారా? కొత్తవాళ్లను నియమిస్తారా? అనేది తెలియాల్సి ఉంది.

# ఇషాన్ సెంచరీ.. ఈస్ట్ జోన్ 385/4

### మెరిసిన అభిమన్యు, సూర్యవంశీ

చెన్నై: కెప్టెన్ ఇషాన్ కిషన్ (135 బంతుల్లో 14 ఫోర్లు, 1 సిక్స్‌తో 111 బ్యాటింగ్) అజేయ శతకంతో కదం తొక్కడంతో దులీప్ ట్రోఫీ ఫైనల్ పోరులో ఈస్ట్ జోన్ తొలి రోజే భారీ స్కోరు సాధించి పట్టు బిగించింది. ఆదివారం మొదలైన ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ కెప్టెన్సీలోని సౌత్ జోన్ పేలవ బౌలింగ్‌ను ఆసరాగా చేసుకున్న ఈస్ట్ జోన్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 385 పరుగులు చేసింది. శిఖర్ మోహన్ (85), అభిమన్యు ఈశ్వరన్ (72), కుమార్ కుశాగ్ర (63 బ్యాటింగ్), వైభవ్ సూర్యవంశీ (37 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 44) కూడా రాణించారు.

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఈస్ట్ జోన్‌కు ఓపెనర్లు అభిమన్యు, సూర్యవంశీ తొలి వికెట్‌కు 14 ఓవర్లలోనే వంద పరుగులు జోడించి అద్భుత ఆరంభం అందించారు. ఉన్నంతసేపు మంచి షాట్లతో ఆకట్టుకున్న యంగ్ సెన్సేషన్ తన ఆట చూసేందుకు వచ్చిన ఫ్యాన్స్‌ను ఖుషీ చేశాడు. మరోవైపు సౌత్ బౌలర్లలో హైదరాబాదీ సీవీ మిలింద్ (2/56) ఒక్కడే రెండు వికెట్లతో రాణించగా మిగతా వాళ్లు నిరాశపరిచాడు. మరో హైదరాబాదీ మహ్మద్ సిరాజ్ (0/96) భారీగా పరుగులు ఇచ్చుకున్నాడు. కాగా, ఈస్ట్ జోన్‌కు ఆడుతున్న వెటరన్ పేసర్ మహ్మద్ షమీ, సౌత్ జోన్ బౌలర్ శ్రేయస్ గోపాల్ ఈ పోరుతో 100 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల మైలురాయిని అందుకున్నారు.



### తిలక్ సూర్యవంశీ

తొలి సెషన్‌లో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్ సూర్యవంశీ, సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ మధ్య నడిచిన ఆన్-ఫీల్డ్ డ్రామా తీవ్ర ఆసక్తి రేపింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే సిరాజ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్‌తో విరుచుకుపడ్డ సూర్యవంశీ దృష్టి మళ్లించేందుకు తిలక్ స్లెడ్జింగ్, మైండ్‌గేమ్ ప్రారంభించాడు. క్రీజులో ఉన్న సూర్యవంశీని ఉద్దేశించి 'క్యా యార్ యే వైస్ కెప్టెన్' (ఏంటయ్య ఈ వైస్ కెప్టెన్) అంటూ వ్యంగ్యంగా చేసిన వ్యాఖ్యలు స్టంప్ మైక్‌లో రికార్డయ్యాయి. కొద్దిసేపటికే సూర్యవంశీ..మిలింద్ బౌలింగ్‌లో పుల్ షాట్ ఆడి క్యాచ్ ఔటయ్యాడు.

# వైభవ్ వీరకొట్టుడు.. సిరాజ్ మళ్లీ బలయ్యాడుగా..!



భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోసారి విధ్వంసక ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పటివరకూ వన్డే, టీ20ల్లో మెరుపు బ్యాటింగ్‌తో అలరించిన ఈ చిచ్చరపిడుగు.. ఈసారి ఎర్ర బంతిపైనా పగబట్టినట్టే ఆడాడు. వైభవ్ బౌండరీలతో విరుచుకుపడగా టీమిండియా సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్ బిత్తరపోయాడు. ఐపీఎల్ అరంగేట్రం సీజన్‌లో సిరాజ్ ఓవర్లో ఎడాపెడా దంచేసిన ఈ కుర్రాడు ఇప్పుడు దులీప్ ట్రోఫీ ఫైనల్లోనూ చుక్కలు చూపించాడు. 'బౌలర్ ఎంతటివాడైనా నాకేంటీ.. నా స్టయిల్ ఇంతే' అన్నట్టుగా చెలరేగే వైభవ్ సూర్యవంశీ మరో ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ ఓపెనర్‌గా ఆడుతున్న వైభవ్ ఫైనల్లో దంచేశాడు. సౌత్ జోన్ బౌలర్లను హడలెత్తించిన ఈ పదిహేనేళ్ల కుర్రాడు.. సిరాజ్ బౌలింగ్‌లోనూ చితక్కొట్టాడు. సీనియర్ పేసర్ అయిన అతడి ఓవర్లో వరసగా 4, 6.. చివరి బంతికి బౌండరీతో రెచ్చిపోయాడీ బ్యాటింగ్ సంచలనం. దాంతో, ఐపీఎల్ 18వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ పేసర్‌గా ఆడిన సిరాజ్‌కు చుక్కలు చూపించిన వైభవ్.. ఇప్పుడు దులీప్ ట్రోఫీలోనూ పైచేయి సాధించాడు.

ఓరాజస్థాన్ రాయల్స్ ఓపెనర్‌గా పద్నాలుగేళ్లకే ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. గుజరాత్‌పై 35 బంతుల్లోనే మెరుపు శతకంతో చరిత్ర సృష్టించాడు. ఏకంగా 7 ఫోర్లు, 11 సిక్సర్లతో.. 265.79 స్ట్రయిక్ రేటుతో రికార్డు సెంచరీ సాధించాడు. ఇప్పుడు దులీప్ ట్రోఫీ ఫైనల్లో మియా భాయ్‌కి ఐపీఎల్ విధ్వంసాన్ని గుర్తు చేశాడు. సౌత్ బౌలర్లను భయపెడుతూ తొలి వికెట్‌కు ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్(72)తో కలిసి వంద రన్స్ జోడించిన వైభవ్.. 44 పరుగుల వద్ద ఔటయ్యాడు.

# చైనాలో చరిత్ర

- సాత్విక్-చిరాగ్‌దే చైనా మాస్టర్స్ డబుల్స్ టైటిల్
- ఈ ఘనత సాధించిన భారత జోడీగా రికార్డు
- సీజన్‌లో రెండో సూపర్ 750 ట్రోఫీ సొంతం



షెన్‌జెన్ (చైనా): భారత బ్యాడ్మింటన్ 'డబుల్లెట్స్' సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి మరో అరుదైన ఘనత అందుకున్నారు. మన దేశ డబుల్స్ షట్లర్లకు అందని ద్రాక్షగా ఉన్న బీడబ్ల్యూఎఫ్ చైనా మాస్టర్స్ సూపర్ 750 టోర్నమెంట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. మెగా టోర్నీ డబుల్స్ టైటిల్ సొంతం చేసుకొని ఈ ఘనత సాధించిన భారత తొలి జోడీగా రికార్డు సృష్టించారు. ఆదివారం హోరాహోరీగా సాగిన తుదిపోరులో ప్రపంచ 5వ ర్యాంక్ ద్వయం సాత్విక్ -- చిరాగ్ 11-21, 21-13, 21-17తో చైనాకు చెందిన హే జి టింగ్-రెన్ జియాంగ్ యుపై అద్భుత విజయం సాధించింది. గంటా 10 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్ కోల్పోయినప్పటికీ అద్భుతంగా పుంజుకొని గెలిచింది. 2023, 2025లోనూ ఫైనల్ చేరినా అందుకోలేకపోయిన చైనా టైటిల్‌ను మూడో ప్రయత్నంలో సగర్వంగా ఒడిసిపట్టుకుంది. ఈ విజయంతో చైనా జంటపై తమ ముఖాముఖి రికార్డును 3-0కు పెంచుకుంది.

### హోరాహోరీలో పైచేయి

ఫైనల్లో సాత్విక్-చిరాగ్‌కు మంచి ఆరంభం లభించలేదు. సొంతగడ్డపై అభిమానుల మద్దతుతో బరిలోకి దిగిన చైనా జోడీ టింగ్-జియాంగ్ పవర్‌ఫుల్ స్మాష్‌లతో చెలరేగి 5-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. భారత ద్వయం పుంజుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, చైనా షట్లర్లు నెట్ వద్ద ఆధిపత్యం ప్రదర్శిస్తూ తొలి విరామానికి 11-5తో నిలిచారు. అదే జోరును కొనసాగిస్తూ 18 నిమిషాల్లో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. ఫస్ట్ గేమ్‌లో ఓడినా సాత్విక్-చిరాగ్ ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. రెండో గేమ్‌లో వ్యూహాత్మకంగా ఆడి పుంజుకున్నారు. ఆరంభంలో 2-0తో వెనుకబడినా వెంటనే 3-3 వద్ద స్కోరు సమం చేశారు. ఆ తర్వాత చిరాగ్ పవర్‌ఫుల్ స్మాష్‌లతో విజృంభించి విరామ సమయానికి 11-7తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. బ్రేక్ తర్వాత భారత ద్వయం మరింత దూకుడు పెంచి వరుస పాయింట్లు అందుకుంటూ మ్యాచ్‌ను మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. నిర్ణయాత్మక గేమ్ ఉత్కంఠగా సాగింది. చైనా జంట 4-0తో ఆరంభించినా సాత్విక్-చిరాగ్ తగ్గేదేలే అంటూ పోరాడి 7-7తో స్కోరు సమం చేశారు. ఆ తర్వాత 11-9తో విరామానికి వెళ్లి, అనంతరం 15-12తో ముందంజలో నిలిచారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609